




ESTD: 1999 www.voodayam.com

# వుదయం


హైదరాబాద్ 26-04-2026 ఆదివారం | సంపుటి : 27 | సంచిక : 54 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal Follow us on









# ఏరోస్పేస్‌లో మనమే నంబర్ వన్

- బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచస్థాయి సంస్థలు ఇప్పటికే మన రాష్ట్రంలో ఉన్నాయి
- 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యం
- విక్రమ్ -1 రాకెట్ ప్రారంభిస్తూ సీఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :** ఏరోస్పేస్ రంగంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఇప్పటికే మన రాష్ట్రంలో ఉన్నాయని గుర్తుచేశారు. ఏరోస్పేస్‌ను కీలక వృద్ధి రంగంగా పరిగణిస్తూ, 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యమని చెప్పారు. డిసెంబర్ 2023 నుంచి ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అసాధారణ ప్రతిభ కనబరిచిందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 202324, 202425 మధ్య ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9శాతం అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి విమాన విడిభాగాలు, రక్షణ పరికరాలు ప్రధానంగా దోహదపడ్డాయని చెప్పారు. ప్రముఖ ఏరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విక్రం1 ఆర్బిట్ రాకెట్‌ను రేవంత్ రెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి అంతరిక్షం పేరుతో స్కైరూట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంస్థ ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి విక్రం1 రాకెట్ హార్డ్‌వేర్‌ను ప్రారంభించారు. ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించడంతో ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగశాలకు బయలుదేరుతుందన్నారు. హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ - ఇండస్ట్రియల్ పార్క్‌లో నెలకొల్పిన స్కైరూట్‌కు చెందిన మాక్స్‌క్యూ డిజైన్ ఫెసిలిటీలో విక్రం1 రాకెట్‌ను రూపొందించినట్లు వివరించారు. దేశ అంతరిక్ష మిగతా 2లో..

# పాంచజన్యం పూరిస్తున్నా

## ప్రజలకు అమ్మనై పరిపాలన అందిస్తా

### కొత్తగా అవతరించిన పార్టీ తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) సారథి కవిత

- కేసీఆర్ ఆత్మలేని మరబొమ్మ.. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో ఆయన బందీ అయ్యాడు
- మునీరాబాద్ వేదికగా టీఆర్ఎస్ పార్టీని ప్రకటించిన కల్వకుంట్ల కవిత
- పసుపు, నీలం, ఆకుపచ్చ రంగుల్లో పార్టీ జెండా
- ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం ఇరుసుగా మా పార్టీ పని చేస్తుంది
- తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా బీజేపీ బానిస ఎంపీలు మాట్లాడ్తలేరు
- తెలంగాణకు ఏమైనా జరిగితే ప్రాణం పెట్టి పనిచేసే పార్టీ కావాలి
- అందుకే తెలంగాణ రాష్ట్ర సేన పార్టీతో మీ ముందుకు వస్తున్నాం





**మేడ్చల్, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :** అమ్మనై తెలంగాణ ప్రజలకు పరిపాలన అందిస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం (అద్వయ కన్వెన్షన్)లో శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని ప్రకటించారు. కర్కోటక, రాక్షస రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమేసేందుకు టీఆర్ఎస్ పాంచజన్యాన్ని పూరిస్తున్నానని అన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానుల కోలాహలం మధ్య పార్టీ పేరును ప్రకటించారు. తన కోసం తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం అనే పంచ సూత్రాలే ఇరుసుగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఈ ఐదు రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమిస్తామని.. రెండున్నరేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చి ఆయా సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు. ఉద్యమకాలంలో ప్రజల కోసం పరితపించిన కేసీఆర్ ఇప్పుడు గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బంది అయ్యారని.. ఆయన మన కేసీఆర్ కాదు మరబొమ్మ అన్నారు. తెలంగాణాకు ఏదైనా జరిగితే ప్రాణం పెట్టి పని చేసే పార్టీ కావాలని అందుకోసమే తాను టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు.

**రేవంత్ రెడ్డి కర్కోటకుడు.. నియంత**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...కర్కోటక, నియంత సీఎం అని మండిపడ్డారు. వెలుగుమట్లలో అన్ని పర్మిషన్లు ఉన్న సరే అక్కడి ప్రజల ఇళ్లను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధతో ఒక గర్భిణీకి అబార్షన్ అయితే ఆమె తండ్రి రోదన కళ్ల ముందు ఇంకా మెదులుతుందని చెప్పారు. రెండు నెలల చిన్నారిని కాళ్లతో తన్ని చంపితే ఇప్పటికీ కూడా కేసు పెట్టలేదన్నారు. గురుకులాల్లో విషం పెట్టి విద్యార్థులను చంపుతుంటే ఈ ప్రభుత్వం స్పందించటం లేదని విమర్శించారు. కర్ల రాజేష్ అనే యువకుడిని లాకప్ డెత్ చేస్తే ఇప్పటికీ కూడా చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే ఈ ముఖ్యమంత్రిని కర్కోటక, నియంత ముఖ్యమంత్రి అంటున్నానని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడున్న మూడు పార్టీలు కుటుంబ పాలన, అవినీతి, బంధుప్రీతితో నిండిపోయాయని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయటం కాంగ్రెస్ అజెండా అయితే పెద్ద సార్ ఫామ్ హౌస్ లో ఉండి... మిగతా 2లో..

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్ అజారుద్దీన్

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం






**హైదరాబాద్, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రాష్ట్రంలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్ అయింది. మంత్రి అజారుద్దీన్, ప్రొ.కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శనివారం ఆమోదం తెలిపారు. వీరిద్దరిని ఎమ్మెల్సీగా తీర్మానం చేస్తూ తెలంగాణ కేబినెట్ గత ఏడాది ఆగస్టు 30న గవర్నర్ కు పంపించారు. అప్పటి నుంచి గవర్నర్ ఈ ఫైల్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఏ సభలో ప్రాతినిధ్యం లేకుండానే కేబినెట్‌లో స్థానం దక్కించుకున్న అజారుద్దీన్ తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలలలోపు ఏదైనా సభకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంది. ఈ గడువు ఏప్రిల్ 30 తో ముగియనుంది. ఓ వైపు గడువు ముంచుకు వస్తుంటే మరోవైపు ఎమ్మెల్సీ విషయంలో గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ప్రభుత్వాన్ని ఆందోళన కలిగించింది. ఈ క్రమంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా లోక్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయి ఎమ్మెల్సీల నియామకంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఇవాళ శివ ప్రతాప్ శుక్లా ఈ ఫైల్ పై సంతకం చేశారు. ఇందుకు సంబంధించి త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. మంత్రి అజారుద్దీన్ కు మంత్రి పదవి అనేది సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఈ పరిణామం ఇటు అజారుద్దీన్‌తో పాటు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి భారీ ఊరటగా మారనుంది.

# యుద్ధంపై మళ్లీ చర్చలు ?

## ఇస్లామాబాద్‌లో ఇరాన్ ప్రతినిధులు, దారిలో అమెరికా దూతలు



**వుదయం డెస్క్, ఏప్రిల్ 25:** ఇరాన్, అమెరికా మధ్య తాజా దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అయితే, ఉద్రిక్తతలు ఇంకా మిగతా 2లో..

# సెల్ఫ్ ఎన్యూమరేషన్

## రాష్ట్రంలో నేటి నుంచి మే 10 వరకు జనగణన మొదటి ఘట్టం నిర్వహణ



- 33 ప్రశ్నలతో కూడిన గణన
- తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు
- ఇది ఆప్షన్ మాత్రమే
- 27 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వాలి
- రెండో దశలో ఎన్యుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు ఆరు ప్రశ్నలకు సమాధానం
- రెండో దశలో ఎన్యూమరేటర్ ప్రతి ఇంటికీ రావడం తప్పనిసరి
- మీడియాతో జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జనగణన ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఈ ప్రక్రియలో భాగంగా నిర్వహించే 'స్వీయ ధ్రువీకరణ' , తొలి విడత గణన వివరాలను రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి శనివారం మీడియాకు వెల్లడించారు. నేటి నుంచి మే 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. సాధారణంగా జనగణన సిబ్బంది ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారు. అయితే సాంకేతికతను జోడించి ఈసారి ప్రజలే మిగతా 2లో..

# హెచ్-1బికి మరో గండం

## ఈ కార్యక్రమాన్ని మూడేళ్లపాటు నిలిపివేయాలంటూ అమెరికా కాంగ్రెస్ లో రిపబ్లికన్‌ల బిల్లు





**వుదయం డెస్క్, ఏప్రిల్ 25:** అమెరికా టెక్నాలజీ కంపెనీలు భారతీయ, ఇతర విదేశీ ఉద్యోగులను నియమించుకునే హెచ్ 1బి వీసా కార్యక్రమం మరో అడ్డంకిని ఎదుర్కోనుంది. అమెరికా కాంగ్రెస్‌లోని రిపబ్లికన్ చట్టసభ్యుల బృందం దీనిపై మూడేళ్ల నిషేధం విధించాలని కోరుతూ ఒక చట్టాన్ని ప్రవేశపెడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త దరఖాస్తులపై 1,00,000 డాలర్ల మిగతా 2లో..

# ఆర్టీసీ మరింత బలోపేతం

## సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చించాం

- ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం కల సాకారం చేశాం
- కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించించాం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని చెప్పారు. వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మిగతా 2లో..

## నీతి ఆయోగ్‌లో మార్పులు

పునర్ వ్యవస్థీకరణ సందర్భంగా సభ్యులను అభినందించిన ప్రధాని మోడీ




5లో..

## ఎన్నికల అక్రమాల ఆరోపణలపై బెంగాల్‌లో ఐదుగురు పోలీసు అధికారుల సస్పెన్షన్




5లో..

## రాష్ట్రమంతటా ప్రజా దర్బార్‌లు



- సమస్య ఎవరు చెప్పినా పరిష్కరించడమే ప్రధానం
- పార్టీలకతీతంగా ప్రజా సేవ.. సమస్యే ప్రధానం
- సమస్య ఏదైనా.. పరిష్కారం ఇక్కడే
- ప్రజా దర్బార్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2లో..

## కవితకు బీజేపీయే రాజకీయ సమాధి కట్టింది



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

2లో..




"భారతదేశ సాంస్కృతిక రాజధానిగా బెంగాల్ ఖ్యాతిగాంచింది. దేశానికి జాతియ గుర్తింపును రూపొందించిన రాష్ట్రం ఇది. అందుకోసం బెంగాల్ ప్రముఖపాత్ర పోషించింది. ఇండియా ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్నది. అంతే కాదు బెంగాల్ గురించి మాట్లాడుతున్నప్పుడు భారతీయులు దానిని సాహిత్య, కళల కాణాచిగా గుర్తించి గౌరవిస్తారు. బెంగాల్ స్వతంత్ర భారతానికి రెండు జాతీయ గీతాలను (జనగనమన, వందేమాతరం) ఇచ్చిన రాష్ట్రం. దేశానికి బెంగాల్ సమకూర్చిన చరిత్రాత్మక, సాంస్కృతిక సంపద అసాధారణమైనది. తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, కమ్యూనిస్టుల కూటమి బంధం నుంచి ఈ రాష్ట్రాన్ని విముక్తి చేస్తాం. ఇది కాళికాదేవి భూమి, కాబాభూమి కాదు. కాబాభూమిగా మారడానికి అనుమతించకూడదు. ఇక్కడ అధికారంలోకి బిజెబి వస్తుంది. అందుచేత మమతా బెనర్జి అధికార పీఠంనుంచి దిగిపోవాలి. బిజెపి రాగానే ఉత్తరప్రదేశ్‌లో మాదిరిగా మాఫియా ఇండ్లపై బుల్డోజర్లను నడిపించి శాంతిభద్రతలను గట్టిగా కాపాడుతుంది."

**- యోగి అధిత్యనాథ్, ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్**

## వే'మన' పద్యం

**అరయ నాస్తియనక యడ్డుమాటాడక**
**తట్టుపడక మదిని దన్నుకొనక**
**తనది గాదునుకొని తాబెట్టునదె పెట్టు**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# ఆప్ లో కొత్త సంక్షోభం!

దేశ రాజకీయాల్లో విశిష్ట ప్రయోగంగా నిరూపించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చివరికి ఇతర పార్టీలకు అంటిన బురదనే అంటించుకుని వికృతంగా మారడం ఒక అసాధారణ విషాదం.బిజెపి యేతర పార్టీల పరిస్థితి గద్ద కనుసన్నల్లోని కోడిపిల్లల మాదిరిగా ఉన్నది. మంచి చెడ్డల విచక్షణకు ఆస్కారం ఇవ్వని భారతీయ జనతా పార్టీ ఇటువంటి అవకాశాలను ఆలస్యం చేయకుండా అందుకుంటుంది.రాజ్యసభలో పార్టీ ఉపనాయకుడుగా ఉండి ఉద్వాసన పొందిన రాఘవ చద్దా కు ఆప్ నాయకత్వానికి విభేదాలు రగలడంతో ఆ అవకాశాన్ని బిజెపి ఉపయోగించుకున్నదని బోధపడుతున్నది.రాజ్య సభలో గల పది మంది ఆప్ సభ్యుల్లో చద్దా నేత్రుత్వంలో మొత్తం ఏడుగురు సభ్యులు శుక్రవారం నాడు బిజెపి లో చేరారు. చద్దా పంజాబ్ కి చెందిన వారు . అక్కడ ఆప్ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే.లిక్కర్ కేసులో నిర్దోషిగా ఇటీవలనే కింది కోర్టు ప్రకటించడంతో కేజ్రీవాల్ కష్టాలు గట్టెక్కుతున్నట్టు అనిపించింది. ఇప్పుడు ఈ పరిణామం ఆయనకు కొత్త కష్టాలను తీసుకురావొచ్చు. ఆప్ కి ఇప్పుడు రాజ్యసభలో ముగ్గురు, లోక్ సభలో ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నారు.ఆ నాడు యు పి ఎ ప్రభుత్వంపై అన్నా హజారే నాయకత్వలో జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో కేజ్రీవాల్ ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ 2015 లో 2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయాలు సాధించింది. బిజెపి, కాంగ్రెస్ లు సహా ఏ ఒక్క పార్టీ దాని దరిదాపుల్లోకి వెళ్లలేకపోయాయి. ఆ తర్వాత గుజరాత్ తదితర కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని ప్రయత్నించిన ఆప్ పంజాబ్ లో తన కలను నిజం చేసుకోగలిగింది.ఇప్పుడు ఏడుగురు రాజ్యసభ సభ్యులను కోల్పోయిన పరిణామం పంజాబ్ లో దాని ప్రభుత్వానికి హాని కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఢిల్లీ ని దీర్ఘకాలం పరిపాలించిన ఆప్ అక్కడ విద్య, విద్యుత్ వంటి రంగాల్లో మంచి నిర్ణయాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందింది. మంచి నగర ప్రభుత్వాన్ని నడిపించిన పార్టీ అనిపించుకున్నది.ఎటువంటి శక్తి అయినా ఒకసారి అవినీతి జాడ్యం సోకితే అంతే సంగతులు. నిజమైనా కాకపోయినా ప్రబలమైన విమర్శ బయటికి వస్తే చాలు . రాజకీయ భవిష్యత్తులు మంట గలుస్తాయి. రుజువు కాని లిక్కర్ కేసులో కేజ్రివాల్, సిసోడియా మున్నగు పలువురు ఆప్ పెద్దలు జైలు పాలయ్యారు. ఆ విధంగా ప్రపంచ మన్ననలు పొందిన అవినీతి వ్యతిరేక పాలు నేల పాలయ్యాయి.



## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# యువతలో అంతర్లీన ఆదర్శాలు

ఒకప్పుడు ఈ దేశంలో యువత అంటే ఉద్యమాల నిప్పు. స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు పణంగా పెట్టిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి వీరులు ఇరవై ఏళ్ళ వయసులోనే దేశం కోసం నిలబడ్డారు. ఆనాడు యువత కళ్ళలో దేశం కోసం ఏదైనా చేయాలనే తపన, గుండెల్లో స్వరాజ్య కాంక్ష రగిలేవి. కేవలం రాజకీయ పోరాటమే కాదు, సాహిత్య రంగంలోనూ యువ రక్తం ఉరకలెత్తింది. గురజాడ అప్పారావు, శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణ వంటి మహాకవులు సమాజాన్ని మేల్కొల్పే రచనలు చేశారు. అప్పటి యువత కలలు కంటే అది దేశ ప్రగతి గురించి; పోరాడితే సమాజ సంక్షేమం కోసం. జీవించింది అంటే లోక కల్యాణం కోసం. సంక్షిప్తంగా చెప్పాలంటే, వారు సార్థకంగా జీవించారు. కానీ నేటి తరం యువతను చూస్తే ఒక్కోసారి మనసు చివుక్కుమంటుంది. ఆధునిక ప్రపంచంలో అవకాశాలు పెరిగాయి, వనరులు విస్తృతమయ్యాయి. కానీ, ఎక్కడో ఏదో వెలితి కనిపిస్తోంది. స్మార్ట్‌ఫోన్ తెరపై వేళ్ళు వేగంగా జారిపోతుంటాయి, కానీ జీవితం దిశగా అడుగులు మాత్రం తడబడుతున్నాయి. గంటల తరబడి రీల్స్ చూస్తున్నారు, నిరంతరం మారుతున్న ట్రెండ్స్ అనుసరిస్తున్నారు, వర్చువల్ ప్రపంచంలో ఫాలోయర్ల సంఖ్యను లెక్కిస్తున్నారు. కానీ ఆ నిరంతర వేగం వెనుక ఉన్న ఆదర్శాలు ఏమిటి? వారు పాటించే విలువలు ఏవి? పరుల కోసం చేసే త్యాగాలు ఎక్కడ ఉన్నాయి? ఈ ప్రశ్నలను మనం నిజాయితీగా వేసుకుంటే, లభించే సమాధానాలు మనల్ని తీవ్రంగా కలవరపెడతాయి. యువత బాధ్యతారాహిత్యంగా మారుతోందని నిందించడం కంటే, వారిని అటువైపు నడిపిస్తున్న సామాజిక శక్తులను విశ్లేషించడం అవసరం.సోషల్ మీడియా సృష్టించిన నకిలీ ప్రపంచం, నేటి యువత రెండు సమాంతర లోకాల్లో జీవిస్తోంది ఒకటి వాస్తవ ప్రపంచం, రెండు డిజిటల్ లేదా వర్చువల్ ప్రపంచం. దురదృష్టవశాత్తూ, వర్చువల్ ప్రపంచమే వారి ప్రాధాన్యతగా మారింది. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికలు చూపించే జీవితాలు అత్యంత ఆకర్షణీయంగా, విలాసవంతంగా ఉంటాయి. ఖరీదైన కార్లు, విదేశీ పర్యటనలు, లగ్జరీ జీవనశైలిని చూసిన యువత మనసులో సేవాభావం కంటే ధనార్జన మాత్రమే ప్రధాన లక్ష్యంగా మారుతోంది. నేను కూడా అలా కనిపించాలి అనే ఆరాటం పెరిగి, వ్యక్తిత్వ నిర్మాణానికి అవసరమైన ఆదర్శాలు వెనకబడిపోతున్నాయి. ఇది కేవలం వినియోగ సంస్కృతిని పెంచి పోషిస్తోందే తప్ప, సమాజానికి మేలు చేసే చింతనను ఇవ్వడం లేదు. విద్యావ్యవస్థలో విలువల కరువు ,ఒకప్పుడు పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు నీతి పాఠాలు తప్పనిసరిగా ఉండేవి. భగవద్గీత, పంచతంత్రం, మహాపురుషుల గాథల ద్వారా విలువలను నేర్పించేవారు. కానీ నేటి విద్యావ్యవస్థ కేవలం ఒక మార్కుల ఫ్యాక్టరీ లా మారిపోయింది. విద్యార్థికి 100 మార్కులు ఎలా తెచ్చుకోవాలి? అని నేర్పిస్తున్నారు కానీ, ఒక మంచి మనిషిగా ఎలా బతకాలి? అని చెప్పే గొంతుకలు కరువయ్యాయి. నైతిక విద్య కేవలం పరీక్షా పత్రాల్లో ఒక తూతూమంత్రపు సబ్జెక్టుగా మిగిలిపోయింది. విద్యార్థులు రోజుకు 1618 గంటలు కష్టపడుతున్నారు, కానీ ఆ కష్టం వెనుక ఉన్న అంతిమ లక్ష్యం కేవలం ఒక పెద్ద జీతం వచ్చే ఉద్యోగం మాత్రమే. సమాజానికి తిరిగి ఏమి ఇవ్వాలి అనే ఆలోచన ఆ చదువుల్లో ఎక్కడా కనిపించడం లేదు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, భారతీయ సంస్కృతిలో కుటుంబమే ప్రాథమిక పాఠశాల. అమ్మమ్మ చెప్పే కథలు, నాన్న చూపించే ధైర్యం, అమ్మ నేర్పే సహనం ఇవన్నీ బిడ్డల వ్యక్తిత్వాన్ని మలిచే పునాదులు. నేడు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై, అణు కుటుంబాలు పెరిగాయి. తల్లిదండ్రులిద్దరూ ఉరుకుల పరుగుల జీవితంలో బిజీగా ఉండటంతో, పిల్లలు సెల్ఫోన్ పర్యవేక్షణలో పెరుగుతున్నారు. పెద్దల నుండి అందాల్సిన జీవన పాఠాలు అందకపోవడంతో, యువతలో భావోద్వేగ పరిపక్వత తగ్గుతోంది. ఇంట్లో ఆదర్శవంతమైన వ్యక్తులు కళ్ళముందు లేనప్పుడు, పిల్లలు బయటి మెరుపులను చూసి ఆకర్షితులవ్వడం సహజం.యువతకు నాయకులు ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాతలుగా ఉండాలి. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సర్దార్ పటేల్ వంటి వారిని చూసి నాడు వేలాది మంది యువకులు దేశసేవకు అంకితమయ్యారు. కానీ నేటి రాజకీయ క్షేత్రంలో అవినీతి, స్వార్థం, అధికార దాహం రాజ్యమేలుతున్నాయి. వార్తల్లో నిత్యం వినిపించే కుంభకోణాలు, అనైతిక విమర్శలు చూస్తున్న యువతకు రాజకీయాలు అంటేనే మురికి అనే అభిప్రాయం ఏర్పడింది. ఒక వ్యవస్థపై నమ్మకం పోయినప్పుడు, ఆ వ్యవస్థ ద్వారా వచ్చే మార్పుపై వారికి ఆసక్తి ఉండదు .ఈ పరిస్థితికి కేవలం యువతను తప్పుపట్టడం భావ్యం కాదు. ఇది సమాజం మొత్తం సమిష్టిగా చేసిన పొరపాట్ల ఫలితం. కాబట్టి పరిష్కారం కూడా అందరి నుండే రావాలి.పిల్లలకు చిన్నతనం నుండే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను పరిచయం చేయాలి. కేవలం ఐఐటి, నీట్ ర్యాంకుల గురించే కాకుండా, సమాజం పట్ల బాధ్యత గురించి చర్చించాలి. ఇంట్లో టీవీలు, ఫోన్లు పక్కన పెట్టి పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపాలి.విద్యార్థులకు సామాజిక స్పృహ కలిగించేలా పాఠ్యప్రణాళిక ఉండాలి.



క్షేత్రస్థాయిలో పేదరికాన్ని, పర్యావరణ సమస్యలను చూసి వాటికి పరిష్కారాలు ఆలోచించేలా వారిని ప్రోత్సహించాలి. సేవ అనేది ఒక అదనపు అర్హతగా కాకుండా, ప్రాథమిక విధిగా మారాలి. వైరల్ కంటెంట్ పేరుతో అనైతికతను ప్రోత్సహించడం ఆపాలి. సమాజంలో నిస్వార్థంగా పని చేస్తున్న యువతీ యువకులను వెలుగులోకి తీసుకురావాలి. సినిమాల్లో కూడా హీరో అంటే కేవలం పోరాటాలు చేసేవాడు మాత్రమే కాదు, విలువల కోసం నిలబడేవాడు అని చూపాలి.మన చుట్టూ ఉండే ఉపాధ్యాయులు, వైద్యులు, అధికారులు నిజాయితీగా పనిచేస్తే, అది చూస్తున్న యువతకు సహజంగానే ఆదర్శం కలుగుతుంది. చెప్పడం కంటే చేసి చూపడం మిన్న.నిజానికి పరిస్థితి అంతా నిరాశాజనకంగా లేదు. ఈ గందరగోళం మధ్య కూడా వేలాది మంది యువకులు నిస్వార్థంగా ముందుకు సాగుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణాలకు తెగించి సేవ చేసే యువ వలంటీర్లు ఉన్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీ కావాలని కాకుండా, అడవులను రక్షించడానికి, మూగజీవాలకు ప్రాణం పోయడానికి కష్టపడే వారు ఉన్నారు. మారుమూల గ్రామాల్లో పేద పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు నేటికీ మన మధ్య ఉన్నారు. వీరు కెమెరాల ముందుకు రారు, వీరి ఫోటోలు వైరల్ కావు కానీ వీరే ఈ దేశానికి నిజమైన బలం.నిప్పు అడుగంటినట్లు కనిపించినా, బూడిద కింద నివురు ఉంటుంది. సరైన స్ఫూర్తిని అందించి, ఆ నివురును ఊదితే అది మళ్ళీ ప్రజ్వలిస్తుంది. నేటి యువతలో ఉన్న అపారమైన శక్తికి ఆదర్శం అనే దిశను జోడిస్తే, భారతదేశం మళ్ళీ విశ్వగురువుగా వెలుగుతుంది.యువతను విమర్శించడం సులభం, కానీ వారిని అర్థం చేసుకోవడం, వారికి ఆదర్శంగా నిలబడడం మనందరి బాధ్యత. ఒక తరం తన ఆదర్శాలను కోల్పోయిందంటే, ఆ తర్వాత వచ్చే తరం అంధకారంలో పడిపోతుంది. అందుకే ఈ రోజు నుండే మనం ఒక సంకల్పం తీసుకుందాం. ఆదర్శం అంటే ఎక్కడో ఆకాశంలో ఉండేది కాదు. అది మన ప్రవర్తనలో, మన మాటలో, మన చేతలో ఉండాలి.ఒక్క కొవ్వొత్తి వేల అంధకారాలను పోగొట్టగలదు ఒక్క ఆదర్శ వ్యక్తి వేల యువ జీవితాలను వెలిగించగలడు. ఈ వ్యాసం చదివిన తర్వాత మీరు ఒక్క యువకుడికైనా స్ఫూర్తిగా నిలవగలిగితే, అది ఈ సమాజానికి మనం ఇచ్చే అతిపెద్ద కానుక. యువత బాగుంటేనే దేశం బాగుంటుంది, దేశం బాగుంటేనే రేపటి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. యువతలో ఆదర్శాల నిప్పును రగిలిద్దాం, నవ భారతాన్ని నిర్మిద్దాం!




డా.సూర్యదేవర రామకృష్ణ,
9490754169

# అడవికీ.. ఆకలికీ మధ్య చిచ్చు

## దుశ్చర్ల సత్యనారాయణపై దాడి - ఒక సామాజిక విషాదం

సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవాపురంలో పర్యావరణ రక్షకుడు 'దుశ్చర్ల సత్యనారాయణ'పై జరిగిన దాడి కేవలం ఒక భౌతిక దాడి కాదు, అది మన సామాజిక అట్టడుగు వర్గాల మధ్య నెలకొన్న అవగాహనా రాహిత్యానికి, వనరుల వినియోగంలో, రక్షణలో ఉన్న వైరుధ్యానికి పరాకాష్ఠ. 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' అధ్యక్షునిగా, ఒక జర్నలిస్టుగా ఈ ఘటనను కేవలం దాడి ఘటనగానో "నేరం శిక్ష"కోణంలో కాకుండా, సామాజిక, పర్యావరణ కోణాల్లో చూడాల్సిన అవసరం ఉందని భావిస్తున్న.



ఈ ఘటనలో ఒకవైపు 70 ఎకరాల్లో జీవవైవిధ్యాన్ని కాపాడుతున్న పర్యావరణవేత్త ఉంటే, మరోవైపు తమ గొర్రెల మేత కోసం పరితపించే సామాన్య గొర్రెల కాపరులు ఉన్నారు. ఇక్కడ మనం గమనించాల్సింది...పర్యావరణ పరిరక్షణకూ,సామాజిక జీవనోపాధికీ మధ్య జరగాల్సిన సమన్వయం లోపించింది అనేది. దుశ్చర్ల సత్యనారాయణకు ఆ అడవి ఒక పవిత్ర క్షేత్రం. ఒక్కొక్క మొక్కను బిడ్డలా సాకారు. పశువులు అడవిలోకి వస్తే చిన్న మొక్కలు, ఔషధ గుణాలున్న పొదలు నాశనమవుతాయి. ఇది ఆయన దశాబ్దాల తపస్సును బుగ్గిపాలు చేయడమే అవుతుంది. ఇక ఆ చెట్లను నరికే చర్యలను అడ్డుకోవటం సహజమే. గొర్రెల కాపరుల కోణంలో చూస్తే సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాలకు పచ్చని గడ్డి ఎక్కడ కనిపిస్తే అక్కడికి వెళ్లడం ఒక సహజాత ప్రవృత్తి. అయితే, "సొంత భూమి పరాయి భూమి", "పర్యావరణం మేత" అనే విభజన రేఖను వారు గుర్తించలేకపోవడం ఒక సామాజిక వైఫల్యం. దాడికి పాల్పడిన వారు సామాజికంగా అట్టడుగు వర్గాలకు చెందిన వారు కావడం ఇక్కడ అత్యంత బాధాకరమైన విషయం. ప్రకృతిని ఎక్కువగా నమ్ముకుని బతికేది ఈ వర్గాలే. కానీ, అదే ప్రకృతిని శాస్త్రీయంగా కాపాడుతున్న ఒక వ్యక్తిని వారు తమ 'శత్రువు'గా భావించడం సమాజంలోని కమ్యూనికేషన్ గ్యాప్‌ను సూచిస్తోంది.

ఒక సామాజిక వర్గంగా గొర్రెల కాపరులకు అడవి విలువ తెలియకపోవడం మన విద్యా వ్యవస్థ, సామాజిక చైతన్య కార్యక్రమాల వైఫల్యమే. తమ పశువులకు గాలిని, నీటిని ఇచ్చేది ఆ అడవే అన్న స్పృహ ఉంటే.. వారు కర్రలతో ఆ పర్యావరణవేత్తపై దాడి చేసేవారు కాదు, గొడ్డళ్ళతో ఆ అడవిలోని చెట్లను నరికేందుకు సిద్ధపడేవారు కాదు. పైగా ఆయన్ని గౌరవించేవారు.

**అయితే ఇక్కడ మనం కోరుకోవాల్సింది ఏంటంటే**

ఈ సమస్యను కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడిలా కాకుండా, గ్రామాల్లో పర్యావరణవేత్తలకు, పశుపోషకుల కు మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించే దిశగా చూడాలి. గ్రామాల చుట్టూ ఉండాల్సిన 'గోచర భూములు' కనుమరుగవ్వడం వల్లే గొర్రెల కాపరులు ఇలాంటి అటవీ క్షేత్రాలపై పడుతున్నారు. పర్యావరణ కార్యకర్తలు ఒంటరి పోరాటం చేస్తున్నారు. వారికి ప్రభుత్వం భద్రత కల్పించడమే కాకుండా, వారి కృషిని స్థానిక ప్రజలకు వివరించి, ప్రజలను కూడా ఆ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయాలి. ఇక్కడ మరో అంశాన్ని కూడా చెప్పదల్చున్నదేమిటంటే గుట్టల రక్షణ, అక్రమ మైనింగ్ వ్యతిరేక పోరాటాల్లో ముందు వరుసలో ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుట్టలను పిండి చేస్తున్న స్టోన్ క్రషర్ల అక్రమాలను ప్రశ్నించడం నుంచి, పర్యావరణ చట్టాలను అమలు చేయాలని కోరే వరకు 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' శక్తిమేరకు తమ గళం వినిపిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న అక్రమ మైనింగ్, స్టోన్ క్రషర్లు డాంబర్ ప్లాంట్ల వల్ల ప్రకృతితో పాటు స్థానిక వృత్తుల వారు తీవ్రంగా నష్టపోతున్నారు. మైనింగ్ వల్ల వచ్చే ధూళి పొలాలపై పేరుకుపోయి పంట దిగుబడి పడిపోతోంది. పేలుళ్ల వల్ల భూగర్భ జలాలు దిగజారి బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. గుట్టలు కరిగిపోవడం వల్ల గొర్రెల కాపరులకు మేత మైదానాలు, గీత కార్మికులకు తాటి వనాలు, ఇతర గ్రామీణ వృత్తుల వారికి జీవనోపాధి తగ్గిపోతున్న పరిస్థితి. డాంబర్ ప్లాంట్లు, క్రషర్ల నుంచి వచ్చే కాలుష్యం వల్ల గ్రామాల ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్న దుస్థితి.

ఇలాంటి పరిస్థితిని ఆయా ప్రాంతాల్లో ప్రజలు అవగాహనా చేసుకోకుండా ఆలోచించకపోవటం వల్లనే రాఘవాపురంలో గొర్రెల కాపరులు సత్యనారాయణపై దాడి ఘటన లాంటి ఘటనలు జరిగే ప్రమాదం ఉంటుంది.

"మీ ఆకలికి కారణం ఈ పర్యావరణ వేత్తలే" అని అబద్ధపు ప్రచారాలు చేసి, స్థానిక ప్రజలనే పర్యావరణ ప్రేమికులపైకి ఉసిగొల్పే ప్రమాదం ఉంది. ఈ రోజు దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి రేపు మరెంతో మంది పర్యావరణ కార్యకర్తలపై జరుగదనే గ్యారెంటీ లేదు. మైనింగ్ మాఫియాకు సపోర్ట్ చేసే వ్యక్తులు గ్రామాల్లో ఉండి, ప్రకృతి రక్షణ కోసం మాట్లాడే వారిపై ఇలాంటి దాడులకు ప్లాన్ చేసే అవకాశం కూడా లేకపోలేదు". రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు, కూలీలు, రైతులు, వివిధ వృత్తుల వారు, యావత్తు ప్రజలు గమనించాల్సింది ఒక్కటే.. మిమ్మల్ని రెచ్చగొట్టి పర్యావరణ వేత్తలపై దాడులు చేయించే వారు మీ బతుకులను బాగు చేయరు. మీ పిల్లలకు స్వచ్ఛమైన గాలిని, నీటిని ఇచ్చేది ఆ గుట్టలు, అడవులే. ఆ సహజ వనరులను కాపాడే వారు మీకు శత్రువులు కాదు, మిత్రులు అని గమనించాలి. అందుకే, పర్యావరణ రక్షణ కోసం పోరాడే వారికి అండగా నిలవాలి.

ఏదేమైనప్పటికీ దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి రేపటి తరం పీల్చే ప్రాణవాయువుపై జరిగిన దాడిగా చూడక తప్పదు. ఈ దాడిని 'సహజ వనరుల పరిరక్షణ వేదిక' తీవ్రంగా ఖండిస్తోంది. ఇది ఒక వ్యక్తికి తగిలిన గాయం కాదు, ప్రకృతి సంరక్షణ అనే ఆశయానికి తగిలిన గాయం. దాడి చేసిన వారు సామాజికంగా వెనుకబడిన వారని మనం వారిని ఉపేక్షించలేం, అలాగని వారి ఆకలిని విస్మరించలేం. కానీ, చట్టాన్ని గౌరవించడం, ప్రకృతిని కాపాడే వారిని పూజించకపోయినా పర్వాలేదు కానీ హింసించకూడదు అనే కనీస స్పృహను కల్పించడంలో మనమంతా విఫలమయ్యాం. పోలీసు చర్యలతో పాటు, రాఘవాపురంలో ఒక సామాజిక చైతన్య యజ్ఞం జరగాలి. అనేక చోట్ల ప్రకృతి, పర్యావరణ రక్షణ కోసం, సహజ వనరుల పరిరక్షణ కోసం మాట్లాడుతున్న వారికి అటు చట్టం, ఇటు ప్రజలు రక్షణగా నిలువాల్సిన అవసరం ఉంది.

రాజేందర్ దామెర (దారా)
**సీనియర్ జర్నలిస్ట్**
**సహజ వనరుల పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు**

# 'పుస్తకం' ఒక నిశ్శబ్ద విప్లవం

ఒక మంచి పుస్తకాన్ని చదవడం అంటే, గత శతాబ్దాల్లోని అత్యంత గొప్ప మేధావులతో సంభాషించడమే'. డెకార్టే ప్రపంచ చరిత్రను గమనిస్తే, పెద్ద పెద్ద మార్పులు కేవలం యుద్ధాల వల్లనో, ఆయుధాల వల్లనో రాలేదు. నిశ్శబ్దంగా ఒక మూల కూర్చుని రాసిన అక్షరాల వల్ల, ఆ అక్షరాలను చదివి ప్రభావితమైన మెదళ్ల వల్ల వచ్చాయి. అందుకే 'పుస్తకం ఒక నిశ్శబ్ద విప్లవం'. ఏప్రిల్ 23, ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా, మనిషి అంతరంగాన్ని మరియు సమాజ గమనాన్ని మార్చే ఈ అద్భుత ఆయుధం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందని మర్చిపోవద్దు. విప్లవం అంటే రోడ్ల మీదకు వచ్చి కేకలు వేయడం మాత్రమే కాదు; పాత చింతకాయ పచ్చడి లాంటి ఆలోచనలను వదిలి, కొత్త వెలుగు వైపు అడుగులు వేయడం. ఒక వ్యక్తి ఒక పుస్తకాన్ని తెరిచినప్పుడు, అక్కడ ఒక నిశ్శబ్ద సంభాషణ మొదలవుతుంది. రచయిత తన అనుభవాలను, ఆవేదనను, ఆవిష్కరణలను పాఠకుడి గుండెల్లోకి పంపిస్తాడు. ఈ ప్రక్రియలో పాఠకుడిలో అప్పటివరకు ఉన్న అజ్ఞానం తొలగిపోతుంది. బయటకు ఏ శబ్దమూ వినిపించదు కానీ, లోపల మాత్రం ఒక గొప్ప ఆలోచనా విప్లవం జరుగుతుంది. ప్రపంచాన్ని శాసించిన సిద్ధాంతాలైనా, సామాజిక మార్పులైనా పుస్తకాల నుండే పుట్టాయి. అస్పృశ్యతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలైనా, స్వాతంత్ర్య కాంక్షైనా, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనైనా... వీటన్నింటికీ మూలం అక్షరమే. ఒక పుస్తకం ఒక మనిషిని ప్రశ్నించేలా చేస్తుంది. ప్రశ్నించడం మొదలైన చోటే ప్రగతికి పునాది పడుతుంది. అందుకే నియంతలు ఎప్పుడూ పుస్తకాలను చూసి భయపడతారు. యుద్ధ విమానాల కంటే శక్తివంతమైనది ఏదైనా ఉందంటే అది 'పుస్తకం' మాత్రమే అనేది ప్రపంచం ముందు ఎప్పుడో తేలిపోయిన నగ్న సత్యం.


నేటి డిజిటల్ యుగంలో సమాచారం వేల సంఖ్యలో నోటిఫికేషన్ల రూపంలో మన ముందుకు వస్తోంది. కానీ, సమాచారానికి, జ్ఞానానికి మధ్య ఉన్న తేడాను గుర్తించడమే పుస్తకం నేర్పే పాఠం. ఒక పుస్తకాన్ని చదవడం అంటే ఒక మేధావితో గంటల కొద్దీ ఏకాంతంగా సంభాషించడం. అది మనలోని అశాంతిని తొలగించి, ఆలోచనలకు పదును పెడుతుంది. అయితే నేడు ఈ సమాచార విస్ఫోటనం ఉపయోగకరం అనుకున్నప్పటికీ కొంత గందరగోళపు సమాచారం కూడా పెరుగటం వల్ల ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియని స్థితి ఏర్పడుతున్నది. ఇలాంటి తరుణంలో పుస్తకం ఒక దిక్సూచిలా పని చేస్తుంది. ఒక లోతైన విశ్లేషణ, ఒక సమగ్రమైన అవగాహన కేవలం పుస్తకం ద్వారానే సాధ్యం. పుస్తకం చదివే వ్యక్తికి సహనం పెరుగుతుంది. విషయాన్ని విశ్లేషించే విజ్ఞత లభిస్తుంది. అందుకే నేటి సమాజానికి కావాల్సింది వేగంగా వెళ్ళే సమాచారం కాదు, వివేకాన్ని ఇచ్చే జ్ఞానం అనేది గుర్తించాలి.

ఇక పుస్తకం అనేది మనల్ని ఒంటరితనం నుండి రక్షిస్తుంది, మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. మనం చదివే ప్రతి పేజీ మన వ్యక్తిత్వంలో ఒక కొత్త పొరను నిర్మిస్తుంది. ఒక పుస్తకాన్ని మూసివేసిన తర్వాత, దాన్ని తెరిచినప్పుడు ఉన్న మనిషి కంటే మీరు కొంచెం మెరుగైన మనిషిగా మారతారు. అదే పుస్తకం చేసే అసలైన విప్లవం..!

**- కస్తూరి**

# పుస్తక జ్ఞానం మాత్రమే కాదు – జీవన నైపుణ్యాల అవసరం

నేటి వేగవంతమైన ప్రపంచంలో విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోదు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి 'సమస్య పరిష్కార నైపుణ్యం' (Problem Solving Skills) అత్యంత అవసరం. ఈ నైపుణ్యం అనేది పుట్టుకతో వచ్చేది కాదు, చిన్నప్పటి నుండి సరైన మార్గదర్శకత్వం ద్వారా అలవడే ఒక కళ. ఇందులో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం.పిల్లల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రేరేపించడానికి ఆటలు అద్భుతమైన సాధనాలు. పజిల్స్, సుడోకు, చదరంగం వంటి ఆలోచనాత్మక క్రీడలు వారి మెదడుకు పదును పెడతాయి. ఇవి కేవలం వినోదాన్ని మాత్రమే కాక, ఒక చిక్కుముడిని విప్పడానికి అవసరమైన ఏకాగ్రతను, ఓర్పును నేర్పుతాయి.పిల్లలు ఏదైనా పజిల్ పూర్తి చేస్తున్నప్పుడు లేదా ఒక లెక్కను సాధిస్తున్నప్పుడు ఇబ్బంది పడితే, పెద్దలు వెంటనే స్పందించి పరిష్కారాన్ని చెప్పేయకూడదు. వారు స్వయంగా ఆలోచించి మార్గాలను వెతుక్కునేలా సమయం ఇవ్వాలి. "నువ్వు దీనిని మరో కోణంలో ఆలోచించగలవా?" వంటి ప్రశ్నలతో వారిని సరైన దిశలో నడిపించాలే తప్ప, జవాబును నేరుగా అందించకూడదు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వారు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు.పిల్లలు ఏదైనా సాధించినప్పుడు వారిని అభినందించడం అవసరం, కానీ ఆ అభినందన వారిని తదుపరి లక్ష్యం వైపు నడిపించేలా ఉండాలి.



చిన్న విజయాలను అతిగా పొగిడితే పిల్లల్లో అహంకారం పెరిగే ప్రమాదం ఉంది. వాటిని ఒక ప్రోత్సాహకంగా మాత్రమే చూడాలి. ఓటమి ఎదురైనప్పుడు నిరుత్సాహపడకుండా, అది నేర్చుకోవడానికి ఒక అవకాశమని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. "విజయం గర్వాన్ని ఇవ్వకూడదు, వైఫల్యం నిరాశను మిగల్చకూడదు" అనే మనస్తత్వాన్ని చిన్నతనం నుంచే అలవాటు చేయాలి.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి అనేది పాఠశాల మరియు ఇల్లు అనే రెండు చక్రాల మీద ఆధారపడి ఉంటుంది.తరగతి గదిలో కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే కృత్యాలను నిర్వహించాలి. ఇంట్లో పిల్లలకు స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పిస్తూ, వారి చిన్న చిన్న ప్రయత్నాలను గౌరవించాలి. ఇటువంటి విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారిలో నైతిక విలువలతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి నిరంతరం కృషి చేయాలి. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం తోడైనప్పుడు ప్రతి విద్యార్థి ఒక సమర్థవంతమైన పౌరుడిగా తీర్చిదిద్దబడతాడు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇదే నిజమైన పునాది.



డా.పూసపాటి వేదాద్రి
9912197694

# జాతీయం-అంతర్జాతీయం

## అమిత్ షా వ్యాఖ్యలపై కేసు దాఖలు చేయనున్న మమత



హుగ్లీ, ఏప్రిల్ 25 (వుదయం): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశకు ముందు రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై తాను ఒక న్యాయపరమైన కేసు దాఖలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం తెలిపారు.హూగ్లీలో ఒక సభను ఉద్దేశించి బెనర్జీ మాట్లాడుతూ, అమిత్ షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై మేం న్యాయపరమైన చర్యలు తీసుకోబోతున్నాం. హోం మంత్రి హోదాలో ఉండి ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదు, అని అన్నారు.బెంగాల్ ఓటర్లను ఆకట్టుకోవడంలో బిజెపి అనుసరిస్తున్న బలవంతపు విధానం విఫలమవుతుందని ఆమె స్పష్టం చేశారు.ఒక హోం మంత్రి ఎలాంటి భాషను ఉపయోగిస్తున్నారు? ఎన్నికల తర్వాత ప్రజలను తలకిందులుగా వేలాడదీస్తామని అనడం ఆమోదయోగ్యం కాదు. టిఎంసి పార్టీకి చెందిన వారమని చెప్పుకునే గూండాలపై కఠిన చర్యలు తీసుకుంటామని షా హెచ్చరించారు.ఆరాంబాగ్‌లో జరిగిన ఒక సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, షా ఈ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. 29వ తేదీన ఆరాంబాగ్ ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే, మే 5వ తేదీ తర్వాత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. దీదీ గూండాలు 29వ తేదీన తమ ఇళ్లలోంచి బయటకు రాకూడదని నేను హెచ్చరిస్తున్నాను. ఒకవేళ 29వ తేదీన ఆరాంబాగ్ ప్రజలకు ఇబ్బందులు కలిగితే, 5వ తేదీ తర్వాత మేం వారిని తలకిందులుగా వేలాడదీసి, దారికి తెస్తాం, అని షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ గురువారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఇందులో పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 91.78 శాతం ఓటింగ్ నమోదైంది.నియోజకవర్గాలన్నింటిలోనూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పోలింగ్ ప్రక్రియ ముగియగా, ఈ అధిక ఓటింగ్ శాతం గణాంకాలు ప్రజల క్రియాశీల ఎన్నికల భాగస్వామ్యాన్ని సూచిస్తున్నాయి. రెండవ దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుండగా, ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైనందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఓటర్లకు అభినందనలు తెలిపారు. అలాగే, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూసినందుకు భారత ఎన్నికల సంఘం, భద్రతా దళాలను ఆయన ప్రశంసించారు.

## బీజేపీ వాషింగ్ మెషీన్ తిరిగి వచ్చింది

- జైరామ్ రమేష్
- ఆప్ ఎంపీలు బిజెపిలో చేరడంపై వ్యంగ్యాస్త్రాలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (వుదయం): ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన పలువురు రాజ్యసభ సభ్యులు అధికార పార్టీలో చేరారన్న వార్తల నేపథ్యంలో, కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ శనివారంనాడు 'వాషింగ్ మెషీన్' పోలికను మరోసారి ప్రస్తావిస్తూ భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియావేదికలో స్పందిస్తూ, సద్గుణం, నిజాయితీ, సిద్ధాంతానికి ప్రతీకలుగా తమను తాము దీర్ఘకాలంగా ప్రదర్శించుకున్న నాయకులు దారుణంగా బట్టబయలయ్యారని రమేష్ అన్నారు. బీజేపీ రాజకీయ ప్రచార యంత్రాంగం మరోసారి బట్టబయలైందని ఆయన ఆరోపించారు.ప్రతిపక్ష నాయకులను అధికార పార్టీలోకి చేర్చుకుంటున్నారని, వారి పాత వైఖరులను తుడిచిపెడుతున్నారని ఆయన సూచించారు.పశ్చిమ బెంగాల్‌లోని రాజకీయ కార్యకలాపాలతో పోలుస్తూ, పార్టీలకు అతీతంగా ఇలాంటి వ్యూహాలనే ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్‌తో సహా పలువురు ఆప్ (ఆప్) రాజ్యసభ సభ్యులు, పార్టీ నుండి విడిపోయి, బీజేపీలో చేరారని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. పార్టీ మారిన ఈ బృందంలో హర్భజన్ సింగ్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ, స్వాతి మాలివాల్ వంటి మరికొందరి పేర్లు కూడా ప్రస్తావనకు వచ్చాయి.పార్లమెంటరీ విధానం ప్రకారం ఎంపీలు తమ నిర్ణయం గురించి రాజ్యసభ ఛైర్మన్‌కు లాంఛనంగా తెలియజేశారని న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ చద్దా అన్నారు. గుజరాత్ ప్రచార పర్యటన నుంచి సిసోడియా తిరిగి వచ్చిన అనంతరం, పరిస్థితిని సమీక్షించేందుకు, పార్టీ ప్రతిస్పందన వ్యూహంపై చర్చించేందుకు పార్టీ నాయకులు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా శుక్రవారం రాత్రి ఢిల్లీలో సమావేశమయ్యారు.ఇదిలా ఉండగా, బీజేపీతో బహిరంగంగా చేతులు కలిపిన ఎంపీలపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ, రాజ్యసభలో తమ పార్టీ చీఫ్ విప్ ఎన్.డి. గుప్తా సభా ఛైర్మన్‌ను ఆశ్రయించేందుకు సన్నద్ధమవుతున్నారని ఆప్ వర్గాలు తెలిపాయి. ఈ చర్య అధికారిక ఫిరాయింపు కిందకే వస్తుందని ఆ పార్టీ వాదించనుండగా, మరోవైపు ఈ విభజన ప్రక్రియకు సంబంధించిన విధానపరమైన చెల్లుబాటును కూడా సవాలు చేయనుంది.

## ఢిల్లీ రెహమాన్ డెకాయత్ కేజ్రీవాల్ - బిజెపి విమర్శ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (వుదయం): ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ డిప్యూటీ సీఎం పర్వేశ్ వర్మ విమర్శల వర్షం కురిపించారు. ఇటీవల కేజ్రీవాల్ లోడీ ఎస్టేట్‌లో ప్రభుత్వ బంగ్లాలోకి మారిన సందర్భంగా ఆయన రెండో శీష్ మహల్‌ని(అద్దాల మేడ) నిర్మించుకున్నారని పర్వేశ్ ఆరోపించారు. మాజీ సీఎం కేజ్రీవాల్ ఢిల్లీకి రెహమాన్ డెకాయత్ లాంటివాడు. గతంలో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతానని చెప్పిన కేజ్రీవాల్ శీష్ మహల్ 2ని నిర్మించుకున్నారని విలేకరులతో మాట్లాడుతూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ వోటర్లు ఆప్ ప్రభుత్వాన్ని నిరాకరించడంతో ఇప్పుడు ఆప్ అధినేత దృష్టి పంజాబ్‌పై పడింది. కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, మనీష్ సిసోడియాతో సహా ఆప్ నాయకులు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నివాసం చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం ఉంటున్న లోడీ ఎస్టేట్ ఫొటోలను స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ, ఇదీ కేజ్రీవాల్ నిరాడంబరమైన జీవితం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నేను ఇంతకుముందు 'శీష్ మహల్'ని సందర్శించాను. ఇంత విలాసవంతమైన భవనంలో అసలు ఎవరికైనా ఎలా నిద్ర పడుతుందని అప్పుడే అనుకున్నా' అని ఎద్దేవా చేశారు. ఈ అద్దాల మేడ వ్యవహారంపై ఆప్ స్పందిస్తూ.. "పర్వేశ్ వర్మమీడియా సమావేశంలో ప్రదర్శించిన చిత్రాలు నిజం కాదని, అవి ఫేక్ అని స్పష్టం చేసింది. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లాను అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ బంగ్లాను శీష్‌మహల్ గా బిజెపి అభివర్ణించింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన దాన్ని 7స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది.

## ఇరాన్ యుద్ధంతో 3.2 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికంలోకి

- అభివృద్ధి చెందుతున్న దేశాలకు త్రివిధ షాక్ తప్పదని ఐరాసహెచ్చరిక.



వుదయం డెస్క్, ఏప్రిల్ 25: ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా 32 మిలియన్ల మందికి పైగా ప్రజలను పేదరికంలోకి నెట్టవచ్చని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) అంచనా వేసింది. దీనివల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు అత్యధికంగా ప్రభావితమవుతాయని అది అంచనా వేసింది. సున్నితంగా ఉన్న కాల్పుల విరమణపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో విడుదలైన ఈ నివేదిక, పెరుగుతున్న ఇంధన ధరలు, ఆహార అభద్రత, మందగించిన ఆర్థికవృద్ధి కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ త్రివిధ షాక్‌ను ఎదుర్కొంటోందని పేర్కొంది. అభివృద్ధిలో సాధించిన విజయాలను ఈ సంఘర్షణ తిరోగమింపచేస్తోందని, దీని ప్రభావం వివిధ ప్రాంతాలపై అసమానంగా ఉంటుందని అది హెచ్చరించింది.తెహ్రాన్‌పై అమెరికాఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిగిన గత కొన్ని వారాలుగా ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికి తోడు, ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలకు అంతరాయం ఏర్పడి, పరిస్థితి మరింత తీవ్రమైంది. ఈ ప్రభావాలు ఎరువుల సరఫరా, నౌకా రవాణాకు కూడా వ్యాపించడంతో, అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరుగుతున్న ఆహార సంక్షోభంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

యుద్ధం వల్ల కలిగే ఆర్థిక ప్రభావానికి సంబంధించి యుఎన్‌డిపి మూడు దృశ్యాలను వివరించింది. అత్యంత దారుణమైన పరిస్థితిలో, అంటే చమురు, గ్యాస్ ఉత్పత్తికి వారాల తరబడి తీవ్ర అంతరాయం ఏర్పడి, ఆ తర్వాత నెలల పాటు ధరలు అధికంగా కొనసాగితే, ఏకంగా 32.5 మిలియన్ల మంది ప్రజలు పేదరికంలోకి జారిపోయే అవకాశం ఉంది. ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన 'ఎగువమధ్య ఆదాయ వర్గాల పేదరిక రేఖ' అయిన ఒక్కో వ్యక్తికి రోజుకు 8.30 డాలర్లు అనే ప్రమాణం ఆధారంగా ఈ అంచనా రూపొందించారు.పేదరికంలో సంభవించే పెరుగుదలలో దాదాపు సగం వాటా, గల్ఫ్, ఆఫ్రికా, ఆసియా, అభివృద్ధి చెందుతున్న చిన్న ద్వీప దేశాలకు చెందిన 37 ఇంధన దిగుమతి దేశాలలోనే కేంద్రీకృతమై ఉంటుంది. ఇటువంటి సంఘర్షణ అభివృద్ధిని వెనక్కి నడిపించేదే. యుద్ధం ఆగిపోయినప్పటికీ, వాస్తవానికి కాల్పుల విరమణ అనేది అత్యంత స్వాగతించదగిన విషయం అయినప్పటికీ, దాని ప్రభావం మాత్రం ఏర్పడిపోయింది, అని యుఎన్‌డిపి నిర్వాహకులు, బెల్జియం మాజీ ప్రధానమంత్రి అలెగ్జాండర్ డి క్రూ పేర్కొన్నట్లు ది గార్డియన్ పత్రిక ఉటంకించింది.

ముఖ్యంగా పేద దేశాలలో, ప్రజలను తిరిగి పేదరికంలోకి నెట్టివేస్తున్నందున, ఒక దీర్ఘకాలిక ప్రభావాన్ని చూస్తాం. ఇదే అత్యంత హృదయవిదారకమైన అంశం. ఇలా తిరిగి పేదరికంలోకి వెళ్లేవారు చాలా తరచుగా, గతంలో పేదరికంలో ఉండి, దాని నుండి బయటపడి, ఇప్పుడు మళ్ళీ అందులో తిరిగి పడిపోతున్నవారే.

శాంతి నెలకొన్నప్పటికీ, ఈ సంఘర్షణ యొక్క "తీవ్రమైన ప్రభావాలు" ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి అధిపతి హెచ్చరించారు.

అంతర్జాతీయ సంస్థలు, అభివృద్ధి బ్యాంకులు ఇటువంటి చర్యలకు మద్దతు ఇవ్వగలవని డి క్రూ అన్నారు. ప్రజలు తిరిగి పేదరికంలోకి జారిపోకుండా నివారించడానికి స్వల్పకాలిక నగదు బదిలీలు ఇవ్వడం వల్ల సానుకూల ఆర్థిక ప్రయోజనం ఉంటుంది, అని ఆయన అన్నారు. విద్యుత్ లేదా వంట గ్యాస్ కోసం తాత్కాలిక సబ్సిడీలు లేదా వోచర్లు కూడా సహాయపడగలవని ఆయన తెలిపారు. అయితే, పూర్తిస్థాయి సబ్సిడీల వల్ల ధనిక కుటుంబాలకే ప్రయోజనం చేకూరుతుందని, వాటిని కొనసాగించడం కష్టమని నివేదిక హెచ్చరించింది.ధనిక దేశాలు ఈ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, పరిమిత ఆర్థిక వనరులు, ఇప్పటికే ఉన్న ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత పెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్నాయని యూఎన్‌డీపీ పేర్కొంది. పెరుగుతున్న అప్పులు, పెరిగిన రక్షణ వ్యయాలను ఎదుర్కొంటున్నందున, అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ ,యూకే వంటి పాశ్చాత్య ప్రభుత్వాలు సహాయ వ్యయాన్ని తగ్గించాయని కూడా అది పేర్కొంది.

## ఛత్తీస్‌గఢ్‌లోని ఇర్పనార్ గ్రామానికి విద్యుత్ సౌకర్యం



రాయపూర్, ఏప్రిల్ 25 (వుదయం): నారాయణపూర్‌లోని అబుజ్‌మాడ్ దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, మారుమూల ప్రాంతాల నడుమ నెలకొని ఉన్న ఛత్తీస్‌గఢ్ గ్రామం ఇర్పనార్, తొలిసారి విద్యుత్‌ను పొందింది. నారాయణ్‌పూర్ జిల్లా కేంద్రానికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇర్పనార్, కఠినమైన భౌగోళిక పరిస్థితుల కారణంగా సులభంగా చేరుకోవడం కష్టం.స్థానిక ప్రజలు, రాష్ట్ర విద్యుత్ సంస్థ వారు, కచ్చా (కంకర) రోడ్లు, నిటారుగా ఉండే ఎత్తులు, దట్టమైన అడవుల గుండా స్తంభాలను, సామాగ్రిని చేతితో మోసుకెళ్లారు. ఇది అభివృద్ధిలో చివరి మైలు భాగాన్ని పూర్తి చేయడానికి వారు పడిన శ్రమను తెలియజేస్తుంది. ఇర్పనార్‌లో పూర్తి చేసిన విద్యుదీకరణ ప్రక్రియ ఒక సాధారణ సాంకేతిక పని కాదు. స్తంభాలు, తీగలు, సామగ్రిని రవాణా చేయడానికి తీవ్రమైన కృషి అవసరమైంది. కఠినమైన భూభాగం, పరిమిత వనరులు ఉన్నప్పటికీ, నిర్దేశించిన సమయంలోగా లైన్ విస్తరణ, స్తంభాల ఏర్పాటు, అనుసంధానాలను పూర్తి చేసి టీం ఒక బలమైన ఉదాహరణగా నిలిచింది, అని నారాయణ్‌పూర్ కలెక్టర్ నమ్రతా జైన్ అన్నారు.ఇర్పనార్ గ్రామంలో రూ. 56.11 లక్షల వ్యయంతో విద్యుదీకరణ పూర్తయింది. ఈ ప్రాజెక్టు కింద, గృహాలకు మొదటిసారిగా విద్యుత్ కనెక్షన్లు అందాయి.


విద్యుత్ అనేది ఒక శక్తి గుణకం. ఇది కేవలం వెలుగును మాత్రమే అందించదు, అది ఒక సమాజపు ఆర్థిక, సామాజిక గమనాన్ని మారుస్తుంది. ఇప్పుడు విద్యుత్ అందుబాటులో ఉండటంతో, పిల్లలు రాత్రిపూట సరైన వెలుతురులో చదువుకోగలరు. ఫ్యాన్లు, లైట్లు, చిన్న గృహోపకరణాల వంటి ప్రాథమిక సౌకర్యాలు దైనందిన జీవితాన్ని సులభతరం చేస్తాయి.తరతరాలుగా సూర్యగతికి, కట్టెల మంటలకు అనుగుణంగా జీవించిన ఒక గ్రామానికి, విద్యుత్ స్విచ్‌ను ఆన్ చేయడం అనేది కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు, అది వారి భౌగోళిక ఏకాంతానికి ముగింపు.భవిష్యత్తులో, డిజిటల్ విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలు, సమాచార మార్పిడి, చిన్న తరహా వ్యాపారాలకు సంబంధించిన అవకాశాలు కూడా వృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు.ఇర్పనార్‌లోని ఈ విజయం, నారాయణపూర్ జిల్లాలోని అనుసంధానం కాని మిగిలిన చిన్న గ్రామాలన్నింటికీ ఒక నూతన ఒరవడిని సృష్టిస్తుంది.

## హోర్ముజ్ దిగ్బంధం శాశ్వతంగా మారే అవకాశం

వుదయం డెస్క్, ఏప్రిల్ 25: హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఈ విషయంపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మాట్లాడుతూ, జలసంధిపై నియంత్రణను మరింత కాలం పొడిగిస్తామన్నారు. హోర్ముజ్ చుట్టూ అమెరికా నావికాదళ దిగ్బంధనాన్ని ఉక్కు కవచంతో పోల్చారు.

ఇది శాశ్వత దిగ్బంధనంగా మారే అవకాశమూ ఉందని హెచ్చరించారు. తెహ్రాన్ తన అణ్వాయుధాల తయారీని విడనాడే వరకు ఆ దేశంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును తొలగించడానికే తాము ఈ సాహసోపేతమైన, ప్రమాదకరమైన మిషన్‌ను చేపట్టామన్నారు.తమ అనుమతి లేకుండాహోర్ముజ్‌లోకి ఏ రవాణా నౌక రాదని, బయటకు వెళ్లదని పీట్ హెగ్సెత్ అన్నారు. జలసంధిలోని నౌకలపై దాడులు చేస్తూ, తెహ్రాన్ సముద్రపు దొంగల మాదిరిగా ప్రవర్తిస్తోందన్నారు. తన చర్యలతో సముద్ర భద్రతను అస్థిరపరుస్తోందని ఆరోపించారు. తమ దిగ్బంధనం గల్ఫ్‌ను దాటి విస్తరిస్తోందన్నారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని కాపాడడానికి తాము ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికాఇరాన్ పరోక్ష చర్చలకు ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో హెగ్సెత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.మరోవైపు హోర్ముజ్ దిగ్బంధనం ప్రారంభమైనప్పటినుంచి 34 నౌకలను వెనక్కి పంపినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ డాన్ కెయిన్ వెల్లడించారు. ఇటీవల తమ ఆదేశాలను ధిక్కరించిన ఇరాన్ నౌకపై కాల్పులు జరిపి, అందులోని సిబ్బందిని తమ దళాలు అదుపులోకి తీసుకున్నాయన్నారు. హోర్ముజ్ మాత్రమే కాకుండా హిందూ, పసిఫిక్ మహాసముద్రాల్లోనూ ఇరాన్ నౌకలను అడ్డగించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఐదుగురు పోలీసు అధికారుల సస్పెన్షన్



కోల్‌కతా, ఏప్రిల్ 25: పశ్చిమ బెంగాల్‌లో రెండో దశ పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు, ఎన్నికల విధుల నిర్వహణలో దుష్ప్రవర్తనతో వ్యవహరించడమే కాక, నిష్పక్షపాతాన్ని పాటించడంలో వైఫల్యమయ్యారన్న ఆరోపణలపై, దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఒక ఐపీఎస్ అధికారితో సహా ఐదుగురు పోలీసు అధికారులను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) శుక్రవారం సస్పెండ్ చేసింది.ఎన్నికల వంటి సున్నితమైన విషయాలలో తన కింది స్థాయి అధికారుల నుండి నిష్పక్షపాతాన్ని నిర్ధారించడంలో విఫలమైనందుకు డైమండ్ హార్బర్ ఎస్పీ, ఇషానీ పాల్‌ను కూడా కమిషన్ హెచ్చరించింది.పశ్చిమ బెంగాల్ ముఖ్య కార్యదర్శి డి. నారియల్‌కు రాసిన లేఖలో, ఈ విషయంలో వాస్తవాలు, పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, 2026 పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల సమయంలో వారి తీవ్రమైన దుష్ప్రవర్తన, తటస్థతను పాటించడంలో విఫలమైనందుకు, కింది అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని వారిపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించాలని కమిషన్ ఆదేశిస్తోందని ఈసీఐ కార్యదర్శి సుజీత్ కుమార్ మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐపిఎస్ అధికారుల సర్వీసు అంశాలకు సంబంధించినది కావడంతో, సందీప్ గరాయ్ సస్పెన్షన్ ప్రతిపాదనను కమిషన్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపిందని కూడా అధికార వర్గాలు తెలిపాయి.ఇదిలా ఉండగా, ఎన్నికల విధుల నిర్వహణలో పక్షపాతంతో వ్యవహరించారన్న ఆరోపణలపై, దాదాపు అటువంటి అభియోగాల మీదే ఉత్తర 24 పరగణాలలోని హింగల్‌గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి (ఒసి) సందీప్ సర్కార్‌ను కూడా ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది.రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా, బ్యూరోక్రాట్లు, ఐపీఎస్ అధికారులను ఆకస్మికంగా బదిలీ చేయడంలో ఈసీఐ చొరవ తీసుకుంటోందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో సహా అధికార తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఆరోపించింది.అధికారుల ఆకస్మిక బదిలీలు పరిపాలనా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, మమతా బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు పలు లేఖలు కూడా రాశారు.

## నీతి ఆయోగ్ పునర్వ్యవస్థీకరణ

### సభ్యులను అభినందించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (వుదయం): దేశపు అగ్రశ్రేణి థింక్ టాంక్ అయిన నీతి ఆయోగ్‌ను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు, 15వ ఆర్థిక సంఘం సభ్యుడైన అశోక్ కుమార్ లాహిరి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.ప్రముఖ ఆర్థికవేత్త కె.వి. రాజు, ఎయిమ్స్ (ఎయిమ్స్) డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరందికర్‌తో సహా ఐదుగురు పూర్తికాల సభ్యులు నియమితులయ్యారు.శాస్త్రవేత్త గోబర్ధన్ దాస్, మాజీ క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబాతో, లాహిరి సహా కొత్త పూర్తికాల సభ్యులకు ఫలప్రదమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షించారు.

ప్రభుత్వం నీతీ ఆయోగ్‌ను పునర్వ్యవస్థీకరించింది. ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ లాహిరికి నా శుభాకాంక్షలు. నీతీ ఆయోగ్ పూర్తికాల సభ్యులుగా నియమితులైన రాజీవ్ గౌబా, ప్రొఫెసర్ కె.వి. రాజు, ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్, ప్రొఫెసర్ అభయ్ కరందికర్, డాక్టర్ ఎం. శ్రీనివాస్ కు నా శుభాకాంక్షలు.వారందరికీ ఫలవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలాన్ని ఆకాంక్షిస్తున్నాను," అని మోడీ ఎక్స్‌పై చేసిన ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత విధాన రూపకల్పన వ్యవస్థలో నీతి ఆయోగ్ ఒక కీలకమైన స్తంభంగా ఆవిర్భవించిందని, ఇది సహకార సమాఖ్యవాదాన్ని పెంపొందిస్తూ, సంస్కరణలను ముందుకు తీసుకువెళ్తూ, జీవన సౌలభ్యాన్ని పెంచుతోందని ప్రధానమంత్రి అన్నారు.వివిధ రంగాలలో ఆవిష్కరణలకు, దీర్ఘకాలిక వ్యూహాత్మక ఆలోచనలకు ఇది ఒక క్రియాశీల వేదికగా పనిచేస్తుంది, అని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. తన నియామకం అనంతరం, శనివారం నాడు లాహిరి ప్రధానమంత్రి మోడీని కలిశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే అయిన ఈయన, గతంలో భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, 15వ ఆర్థిక సంఘం సభ్యుడిగా పనిచేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయడం లేదు.

## ఆప్ తీవ్రమైన విశ్లేషణ చేసుకోవాలి

సిపిఐ నేత డి. రాజా



వుదయం డెస్క్, ఏప్రిల్ 25: రాజ్యసభలోని తమ సభ్యులలో మూడింట రెండు వంతుల మంది భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో చేరాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో, తమ రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడటానికి గల కారణాలను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తప్పక తీవ్రంగా సమీక్షించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన కార్యదర్శి డి. రాజా శనివారం అన్నారు.ఏఎన్ ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ, ఈ పరిస్థితిని తీవ్రమైనదిగా రాజా అభివర్ణించారు. ముఖ్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో, ఈ పరిణామానికి విస్తృత రాజకీయ పర్యవసానాలు ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.ఇటువంటి వ్యక్తులు ఎందుకు ఎన్నికయ్యారు? అసలు వారు ఈ విధంగా పార్టీని విడిచిపెట్టి ఎందుకు వెళ్లిపోతున్నారు? అనే విషయాలను ఆప్ ఎంతో గంభీరంగా ఆలోచించాలి. దీనిపై లోతైన విశ్లేషణ, సమీక్ష జరుపుకోవాల్సిన బాధ్యత ఆప్‌దే. ఇది చాలా తీవ్రమైన విషయం. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున, అక్కడ దీని ప్రభావం కచ్చితంగా ఉంటుంది. ఒకవేళ ఇటువంటి పోకడలే కొనసాగితే, ప్రజాస్వామ్యం పరిస్థితి ఏమవుతుంది? అని ఆయన ప్రశ్నించారు.ఇదిలా ఉండగా, ఎన్నికలలో విజయం సాధించలేకపోయిన చోట బీజేపీ ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ రాజీవ్ కుమార్ రాయ్ ఆరోపించారు.బీజేపీ ఎక్కడ గెలవలేకపోయిందో, అక్కడ ఆ పార్టీని విచ్ఛిన్నం చేస్తుంది. తమకు కావలసిన వారిని విభజించడానికి వారికి శక్తి, డబ్బు, అధికారం ఉన్నాయి, కానీ అది వారిపైనే తిరగబడుతుందని గుర్తుంచుకోవాలి, అని రాయ్ అన్నారు.




# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

### - రూ. మూడు కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ఆసిఫాబాద్(వుదయం ప్రతినిధి ):** ఆసిఫాబాద్ మండలం పాత రౌట సంకపల్లి, పర్శ నంబాల గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ పిఎం జన్ మన పథకం ద్వారా మంజూరైన రూ.3 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే పాత రౌట సంకపల్లి, పర్శ నంబాల గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్లుగా ఉన్న రవాణా సమస్యలు తీరుతాయని, గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక సేవలకు గ్రామీణ ప్రజలు సులభంగా చేరుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్, కిష్టయ్య,ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అస్మిత ఖేలో ఇండియా

# బాలికల అండర్ 16 పోటీలు

### - ఈనెల 26 నుండి ఆర్కేపీ ఠాగూర్ స్టేడియంలో ప్రారంభం



**మంచిర్యాల/రామకృష్ణాపూర్ ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి)** ఈనెల 26, 27, 28, 29 తేదీలలో అస్మిత ఖేలో ఇండియా బాలికల అండర్ 16 ఫుట్బాల్ పోటీలు సింగరేణి టాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా తెలంగాణ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ ఫుట్బాల్ పోటీలు కూడా సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ మొత్తాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్, 11 స్టార్ పీకేఆర్ ఫుట్బాల్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. వేసవికాలం దృష్ట్యా క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా ఉదయం ఐదున్నర గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 6:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులంతా 25వ తేదీ సాయంత్రం వచ్చి రిపోర్ట్ చేస్తారని అన్నారు. ఈ టోర్నమెంట్ ముగింపు రోజు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతారని తెలిపారు. 27వ తేదీ ప్రారంభ వేడుకలను జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాల్గుణ, మందమర్రి ఏరియా సింగరేణి జిఎం, డీసీపీ, ఏసిపి, సిఐ, పట్టణ ఎస్ఐ లు లు పాల్గొంటారని అన్నారు. టోర్నమెంట్ కు దాతల సహకారంతో క్రీడాకారులకు ఉచిత భోజనం, ఆల్ఫాన్సా పాఠశాలలో, సింగరేణి కాలి క్వార్టర్స్ లల్లో వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. టోర్నమెంట్ కు 180 మంది క్రీడాకారులు,24 మంది రిఫరీలు,12 మంది టెక్నికల్ రిఫరీలు ,ఆర్గనైజర్లు పల్లె రాజు, వోడ్నాల శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి,రామ్ సాయి, శ్రీకాంత్, సిద్ధు, ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, ఆర్గనైజర్లతో టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల తో మానసికొల్లాసం కలుగుతుందని, రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు విద్యార్థులు టోర్నమెంట్ జరిగే రోజులలో టోర్నమెంట్ ను వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)**

ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అంకం మౌనిక శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చైర్‌పర్సన్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, గుమ్మల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నిక వాయిదా

### అనివార్య కారణాలతో నిర్ణయం చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజేష్



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ధర్మపురి మున్సిపాలిటీలో శని వారం జరగాల్సిన కోఆప్షన్ సభ్యుల ఎన్నిక అనివార్య కార ణాల వల్ల వాయిదా పడింది. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి అధికారికంగా ప్రకటించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొన్ని అనివార్య సాంకేతిక,పరిపాలనా కారణాల దృష్ట్యా నేడు జరగాల్సిన ఎంపిక ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక నిర్వహించే తదుపరి తేదీని త్వరలోనే వెల్లడిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సి పల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కౌన్సిలర్లు సంఘనబట్ల. సం తో షి , సం గి . ఆ నం ద్ , అ య్యో రి . వే ణు , చి పి రి శె ట్టి . రా జే ష్, కొ మి రె ల్లి . పవన్ కుమార్, ఒజ్జాల.లక్ష్మణ్, చుక్క. సం ధ్య , జ క్కు . ప ద్మ , జం జీ రి జా ని . సువర్ణ,ముదుసుల.ప్రశాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్,మున్సిపల్ సిబ్బం ది పాల్గొన్నారు.ఎంపిక వాయిదా పడ టంతోకో ఆప్షన్ పదవుల కోసం ఆశ ఎదురుచూస్తున్న అభ్యర్థులు మరికొన్ని రోజులు వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.



## కొనుగోలు కేంద్రాలను

# తనిఖీ చేసిన కలెక్టర్

**నిజామాబాద్, వుదయం** ఇందల్వాయి మండలం చంద్రా యణపల్లి, గన్నారంలలో కొనసా గుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా, ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు వేచిచూడాల్సిన పరిస్థితి తలెత్తకూడదని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం జరిపించి, వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాలలో ధాన్యం సేకరణలో జాప్యం చేయడం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరిగితే, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ ప్రక్రియలో అలసత్వానికి తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు.సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, దొడ్డు రకం సేకరణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో షామియానాలు, తాగునీరు వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ జరపాలని, తద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ హితవు పలికారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు. డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, డీ.ఎ.ఓ వీరస్వామి, ఎ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, ఎం.పీ.డీ.ఓ అనంత్ రావు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**కోరుట్ల (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పి హెచ్ సి) ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో శనివారం కథలాపూర్ మండలం అంబారి పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం చేయడం ఆనందంగా ఉందని అన్నారు ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అంబారిపేట తో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు ప్రసూతి సేవలు టీకా కార్యక్రమాలు ప్రాథమిక చికిత్సలు అందించబడతాయని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత పోషకాహారం ఆరోగ్య నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అలాగే నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు అంబారిపేట గ్రామానికి పరిసర గ్రామాలకు ఈ పి హెచ్ సి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు తగిన సిబ్బంది ఔషధాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం పై హర్షం వ్యక్తం చేశారు గ్రామంలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జైపాల్ రెడ్డి తహసీల్దార్ రమేష్ ఎంపీడీవో శంకర్ స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ఆశా కార్యకర్తలు అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ రాధాకృష్ణ పులికంటికి అంబేడ్కర్ నేషనల్ ఐకాన్ అవార్డు






**జగిత్యాల, ( వుదయం ప్రతినిధి):** వెటర్నరీ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ రాధాకృష్ణ పులికంటిని ప్రతిష్టాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఐకాన్ అవార్డు వరించింది.పీవీ నరసింహా రావు తెలంగాణ వెటర్నరీ వర్సిటీ పరిధిలోని కొరుట్ల వెటర్నరీ కళాశాల ఫిజియాలజీ విభాగంలో ఆయన విధులు నిర్వహిస్తున్నా రు. అకాడెమియా విభాగంలో ఆయన కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి పురస్కారాన్ని ప్రదానం చేశారు.

మహర్షి శాలిహోత్ర దినోత్సవం పురస్కరించుకుని శనివారం పశుధన్ ప్రహరీ, వెటర్నరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అగ్రోవెట్ ఫౌండేషన్ తదితర జాతీయ సంస్థల ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. వెటర్నరీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆ యన నిర్వహిస్తున్న కెరీర్ కౌన్సెలిం గ్,ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో తోడ్ప డుతున్నాయి.వికసిత భారత్ లక్ష్యంగా సేవలుకేవలం బోధనకే పరిమితం కాకుండా,పశుసంవర్ధక రంగంలో లాభాలను గడించేందు కు అవసరమైన శాస్త్రీయ పరిజ్ఞా నాన్ని పుస్తకాల రూపంలో అంది స్తూ ఆయన ఎడిటర్‌గా సేవలంది స్తున్నారు.వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో భాగంగా రైతాం గానికి మేలు చేకూర్చేలా ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. డాక్టర్ రాధాకృష్ణకు ఈ అవార్డు రావడం పట్ల కొరుట్ల వెటర్నరీ కళాశాల బృందం, తోటి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరుగుదల సాధించాలి



**ఆదిలాబాదు, వుదయం ప్రతినిధి:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో గణనీయమైన పురోగతి సాధించేందుకు అధికారులు, అధ్యాపకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ, గత పరీక్షల ఫలితాలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత పరీక్షల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫలితాల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించాల్సిన అవసరం ఉందని, గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు.

అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం కళాశాలల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు విఫలమవుతున్న పరిస్థితిని విశ్లేషించి, ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష ఫీజు చెల్లించేలా ప్రిన్సిపాల్‌లు పర్యవేక్షించాలని ఆదేశించారు.

విద్యాబోధనను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేక ప్యానెల్ ఏర్పాటు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి సూచించారు. ఈ ప్యానెల్ బృందాలు తరచూ కళాశాలలను సందర్శించి బోధనా విధానాలు, విద్యార్థుల పురోగతిని పరిశీలిస్తాయని తెలిపారు. అనంతరం కళాశాలల వారీగా ఫలితాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక.. ప్రజల విజయం

### - మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** కోఆప్షన్ సభ్యుల ఎన్నిక రాజకీయంగా భారతీయ జనతా పార్టీ విజయం కాదని, ఇది నగర ప్రజల విజయం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఐదుగురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పాటు ముగ్గురు బీఆర్ఎస్ సభ్యులు కూడ మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో ఐదు స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన కన్న కృష్ణ, చిగిరి వెంకటమ్మ, ఎలగందుల నందకుమార్, మైనారిటీ కోటాలో బల్బీర్ సింగ్, అఫీజాబేగంలు మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గెలుపు పత్రాలను అందించి మేయర్ కొలగాని శ్రీనివాస్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన 34 మంది పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా, బీఆర్ఎస్ కు చెందిన మరో ముగ్గురు సభ్యులు ఎన్నుకోవడంతో ఐదుగురు అభ్యర్థులకు 37 ఓట్ల చొప్పున రావడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో కోఆప్షన్ సభ్యుల సేవలు ఎంతో కీలకమన్నారు.భారతీయ జనతా పార్టీ తరుపున బరిలో నిలిచిన 5 గురు కోఆప్షన్ సభ్యులు విజయం సాధించడంతో తమ పాలక వర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు. ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కడం, కోఆప్షన్ ఎన్నికలో కూడ బీజేపీ తన పట్టును నిరూపించుకొవడం కేవలం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయంతో కార్పొరేషన్‌లో బీజేపీ బలం మరింత పెరిగినట్లయిందని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ పాలకవర్గ సభ్యులకు నగర ప్రజల పక్షాణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో పాటు కోఆప్షన్ సభ్యుల సహకారం చాలా అవసరం అన్నారు. అర్హులైన వ్యక్తులను ఈ పదవులకు ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ మా పాలకవర్గం పని చేస్తూ కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి బాట పట్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు,కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు సమయానికి, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొగల్ పహాడ్ గ్రామ భూ సేకరణ ఎన్.టీ. పి.సి. అంశానికి సంబంధించి కొంతమంది రైతులు సమర్పించిన అభ్యంతరాలపై విచారణ చేసిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్ పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటరికి సంబం ధించిన ఆధారాలను తప్పనిసరిగా సేకరించాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనవ సరంగా ఓటర్ల తొలగింపులు చేయరాదని స్పష్టం చేస్తూ, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను మే 30వ తేదీ లోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

### - పండించిన ప్రతి గింజనూ తీసుకుంటాం



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొను గోలు చేస్తుందని,రైతుల సంక్షే మమే ధ్యేయం గా ప్రభుత్వం పనిచేస్తోందని ధర్మపురి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు. శనివారం ధర్మపురి వ్యవసాయ మార్కె ట్ యార్డులో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మితో కలిసి ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవ ద్దని,ప్రభుత్వం కల్పించిన కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మార్కెట్ యార్డు లో రైతులకు కావాల్సిన అన్ని కనీస వసతులను కల్పించి నట్లు ఆమె తెలిపారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2320/ క్వింటాకు, సాధారణ బి గ్రేడ్ రకానికి రూ. 2300/ క్వింటాకు మద్దతు ధర అని తెలిపా రు.రైతులు ధాన్యా న్ని ఆరబెట్టి, నిబంధనల ప్రకారం కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ. నర్సింహు లు, సూపర్ వైజర్ వెంకటనర్సయ్య, పాలకవర్గ సభ్యులు ఎన్నం మధుకర్ రెడ్డి, రఫియొద్దీన్, గంధం రాజయ్య, సెంటర్ ఇంచార్జి,రైతుల హమాలీలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత

**గద్వాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)**

బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో సమాజంలో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు, పిల్లల హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజేందర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహం జరగడం వల్ల పిల్లల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ముఖ్యంగా బాలికల ఆరోగ్యం మరియు మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. బాల్యం అనేది చదువు, ఎదుగుదల, వ్యక్తిత్వ వికాసానికి కీలక దశ అని, ఆ దశలో వివాహ బంధంలోకి నెట్టడం వారి హక్కుల ఉల్లంఘనతో సమానమని తెలిపారు. అలాగే భారతదేశంలో అమల్లో ఉన్న బాల్యవివాహాల నిరోధక చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, అబ్బాయికి కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలు అని గుర్తుచేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.బాల్యవివాహాలను అరికట్టడంలో సమాజం లోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పిల్లల విద్యను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీనివాసులు, లక్ష్మన్న స్వామి, సర్పంచ్ శివకుమార్, పంచాయతీ సెక్రెటరీ శశికళ, మరియు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలకు ప్రాణం పోయండి

**వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి )**




గత ప్రభుత్వం తెలంగాణ పల్లె ప్రకృతి వనాల పేరుతో ఆహ్లాదకర వాతావరణంతో పల్లె ప్రజలందరికీ ఉపయోగపడేలా దాదాపుగా అన్ని గ్రామాల్లో ప్రకృతి వనాలను కొన్ని లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేశారు కానీ ప్రస్తుతం వాటికీ ఆదరణ లేకపోవడంతో ఎండి పోతున్నాయి. ప్రస్తుతం వాటిని ఎవరు పట్టించుకోకపోవడంతో మద్యం తాగడానికి అడ్డాలుగా మారాయి. అమడబాకులగ్రామంలో ప్రభుత్వంతో పాటు గ్రామ పెద్దలు అందరూ కలిసి శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు పల్లె ప్రకృతి పార్కును ఏర్పాటు చేయడంతో ఈ దేవాలయానికి వచ్చే భక్తులంతా ఈ పార్కులో సేద తీరుతూ అహల్లాదకరంగా గడిపేవారు, అక్కడే దేవస్థానం ఉండటంతో ప్రభుత్వంతో పాటు అక్కడి గ్రామ పెద్దలు విరాళాలు సేకరించి పెద్ద పెద్ద రాళ్లను తొలగించడంతో పాటు మంచి మంచి మొక్కలు కొన్ని పెద్ద చెట్ల తో చాలా అద్భుతం గా ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో గతకొన్ని సంవత్సరాలుగా గుడికి వచ్చేవారు ఎంతో ఆహ్లాదంగా గడిపేవారు పిల్లాపాపలతో ఇక్కడ ఫోటోలు తీసుకుంటూ చాలా సరదాగా గడిపేవారు. కానీ ప్రస్తుతం పక్కన పొలాల వాళ్ళు కాలనీ వాళ్ళు ప్రకృతి వనం కంచెను తొలగించి స్థలం కబ్జా చేసుకుంటున్నారు అయినా పట్టించుకునే నాధులే కరువయ్యారు. ఎండిన మొక్కలు ప్లాస్టిక్ బాటిల్స్, మద్యం సీసాల తో ప్రకృతి వనం అన్నమాట పక్కకు పెట్టేస్తే ప్రస్తుతం ఇది మందుబాబులకు అడ్డగా మారింది సాయంత్రం అయితే చాలు మందు బాబులకు ఇది అడ్డా ఇక్కడే మద్యం సేవించి కాళీ బాటిల్స్ పార్కులో వదిలేసి వెళుతుంటారు, దాంతో ఇక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ తో పాటు ఖాళీ మద్యం సీసాలు ఎండిన మొక్కల మధ్యలో తళుకు తళుకు మంటూ మెరిసిపోతున్నాయి, ఇప్పటికైనా అధికారులు స్పందించే ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి పల్లె వనానికి గత వైభవాన్ని తీసుకురావాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

## అరుహులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు



- **జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):**

జీఓ నెం.252 నిభందనల మేరకు జిల్లాలోని అరుహు లైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.శనివారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారివీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, జి ఓ నెం.252 aప్రకారము నియమ నిబంధనలు పాటించాలని కలెక్టర్ అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని, కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు . సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. ముందుగా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశం లో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, కమిటీ సభ్యులు రవి శంకర్, రఘు, మల్లేశం, ప్రహ్లాద చారి, పాపి రెడ్డి, శ్రీనివాస్, ఎ పి ఆర్ ఓ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే సెన్సస్ 2027 'స్వీయ గణన' ప్రారంభం

- **డిజిటల్ పద్ధతిలో వివరాల నమోదుకు కలెక్టర్ కె హైమావతి పిలుపు**

**సిద్దిపేట, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)**



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుండి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆమె దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 26న జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రముఖుల స్వగృహాల వద్ద ఎమ్యునరేటర్ల సమక్షంలో జియో టాగింగ్, సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియను ప్రారంభించి విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పౌరులు తమ ఇంట్లోనే ఉండి (se.census.gov.in) వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇది పారదర్శకతను, ఖచ్చితత్వాన్ని పెంచుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ తప్పనిసరిగా తమ స్వగృహాల వద్దే స్వీయ గణన చేసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో సర్పంచ్లు, మహిళా సమాఖ్య అధ్యక్షులు మరియు ప్రముఖులు ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యేలా తహసిల్దార్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎలక్టోరల్ మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, ఈ నెల 30వ తేదీ లోపు మ్యాపింగ్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటల్ విధానం ద్వారా గణన వేగంగా, పారదర్శకంగా జరుగుతుంది. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సెన్సస్2027ను విజయవంతం చేయాలి.ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీ సీఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కరణ

- **ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**

**నారాయణపేట, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):**



నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం శనివారం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. న్యాయమూర్తి మాట్లాడుతూ జూన్ 20న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. లోక్ అదాలకు కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు జరిగిన మార్చ్ 28వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5149 కేసులు డిస్పోసల్ అయినా కేసులలో నారాయణపేట డిస్టిక్ 18వ ర్యాంకు స్థానంలో ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు అభినందించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు జిల్లా ఎస్పీ వినీత్ కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఈపి కేసులను, ఎన్ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్న వాటిని చర్చించారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ అదాలత్ లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఎన్ బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ముందుగా హై కోర్ట్ జడ్జి ఆదేశానుసారం ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా జూన్ 20న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ డి ఎల్ ఎస్ ఏ వింధ్య నాయక్, బి.మనోజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సుస్మిత జూనియర్స్ సివిల్ జడ్జి , అవినాష్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి,డీస్పీ పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి రాములు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గృహ హక్కులపై అవగాహన సదస్సు

**సంగారెడ్డి, ఏప్రిల్ 25:వు దయం.**




మెడ్వాన్ ఆధ్వర్యంలో, మాన్ ఫోర్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో విజయనగర్ కాలనీలో గృహ కార్మికుల కోసం చట్టపరమైన హక్కులు, గృహ హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న గృహ కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్, న్యాయవాది శ్రీ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ గృహ కార్మికులు తమ పనిస్థలాల్లో ఎలాంటి వేధింపులు, వివక్ష, లైంగిక వేధింపులు లేదా నేరారోపణలకు గురైనా వెంటనే న్యాయ సేవాధికార సంస్థలు, మహిళా రక్షణ చట్టాల కింద అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, సఖి భరోసా కేంద్రం లేదా మహిళా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.అలాగే, గృహ కార్మికులకు తగిన వేతనం, వారానికి ఒక రోజు సెలవు, వేతనంతో కూడిన సెలవులు, వివక్ష రహిత వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు యూనియన్ సభ్యులతో చర్చించి, ప్రభుత్వ సంస్థల సహాయంతో పరిష్కారం పొందాలని సూచించారు.మెడ్వాన్ డైరెక్టర్ శ్రీ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గృహ కార్మికులంతా సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను సమర్థంగా కాపాడుకోగలరని అన్నారు. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చించుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఎంఆర్డీఎస్ కోఆర్డినేటర్ శ్రీ యాదగిరి మాట్లాడుతూ, గృహ కార్మికుల సంక్షేమం కోసం తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 57 మంది గృహ కార్మికులు పాల్గొన్నారు. కోఆర్డినేటర్ పి. స్వప్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

**మహబూబ్ నగర్ ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి)**




ప్రపంచ మలేరియా దినం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కుమ్మరి వాడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.కృష్ణ మలేరియా ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియాను 2030 సంవత్సరం నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని, ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, దోమ కాటును నివారించడం ద్వారా మలేరియా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ అవగాహనతో ముందుకు వచ్చి మలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నాగరాజు శెట్టి , ఏ. నాగరాజు, ఎంపీహెచ్ఇఓ లు అశోక్ రాజు శుభోస్ చంద్రబోస్ యి, శ్రీనివాసులు, రమణ, ఏ ఎన్ యమ్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యలో మెరిసిన కానిస్టేబుల్ బిడ్డలు

- **అభినందించిన జిల్లా ఎస్పీ**

**నారాయణపేట, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా నర్వ మండలానికి చెందిన ఎస్బీ కానిస్టేబుల్ పిసి నంబర్ 2670 మురళీకృష్ణ కుమారులు విద్యారంగంలో మెరుగైన ప్రతిభ కనబరచి జిల్లా కు గర్వకారణంగా నిలిచారు. పెద్ద కుమారుడు జి. గౌతమ్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000కు 983 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. అదేవిధంగా, జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష అయిన జే ఈ ఈ మెయిన్స్‌లో 96.71 శాతం సాధించడం ద్వారా తన ప్రతిభను మరింతగా చాటుకున్నాడు.ఇంకా చిన్న కుమారుడు ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470కు 428 మార్కులు సాధించి మంచి ఫలితాలను సాధించాడు. విద్యతో పాటు క్రీడలలో కూడా అతను ప్రతిభ కనబరుస్తూ, ఫుట్‌బాల్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున అండర్14, అండర్17 జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించాడు.ఈ సందర్భం గా శనివారం నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన వీరిని ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కానిస్టేబుల్ స్థాయిలో విధులునిర్వర్తిస్తూ, తన కుమారులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేసిన మురళీకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

విద్యార్థులు కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్య సాధనతో దేశ స్థాయిలో గుర్తింపు పొందగలరని ఈ విజయాలు స్పష్టంగా నిరూపిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రు లు పిల్లలను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీయాల ని సూచించారు. విద్యతో పాటు క్రీడలు ఇతర రంగాల్లోనూ సమానంగా అభివృద్ధి చెందడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరుక్రమశిక్షణ, పట్టుదల విజయానికి మూలస్తంభాలురోజువారీ పద్ధతిగా చదువుకునే అలవాటు విజయాన్ని దగ్గర చేస్తుందితల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లల భవిష్యత్తును నిర్మిస్తుందివిద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాలపై దృష్టి పెడితే సమగ్ర అభివృద్ధి సాధ్యంమొత్తానికి, కానిస్టేబు ల్ మురళీకృష్ణ కుటుంబం సాధించిన ఈ విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయ కంగా నిలుస్తాయని, భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.



## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ ఎస్ సర్పంచ్ సామ వెంకటయ్య

**వెల్దండ 25 ఏప్రిల్ (వు దయం)**

మండల పరిధిలోని రాగాయపల్లి గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య (బిఆర్ ఎస్ పార్టీ ) శనివారం రాగాయపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు



## సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

**వెల్దండ ఏప్రిల్ 25 (వు దయం) :**

ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెరవేరుస్తున్నట్లు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాలు నింపుతున్నట్లు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు పేర్కొన్నారు శనివారం మండలం లోని ఎంజీ కాలనీ తండా లో శ్రీనివాస్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లును వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మోతిలాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, పర్వత్ రెడ్డి, సంజీవ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, జంగయ్య యాదవ్, రాజశేఖర్, కేశమల్ల కృష్ణ, లక్ష్మణ్ స్వామి, తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నైపుణ్యాభివృద్ధి శిక్షణతో యువతకు ఉపాధి బాటలు

- **నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ ప్రాంత యువకులకు ఇదొక సువర్ణ అవకాశం,**
- **రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు,**
- **నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,**

**నాగర్ కర్నూల్ ,ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)ఫ**



నాగర్ కర్నూల్ గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా కీలక అడుగుగా నిలిచే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఈవీఎం గోదాముకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని శుక్రవారం రాత్రి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విభిన్న రంగాల్లో ఉచిత శిక్షణ అందించనున్నారు., ప్రస్తుత కాలంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా అత్యంత అవసరమని, నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారానే యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ...... జిల్లాలో యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా కృషి చేసి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రతి కోర్సుకు 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, సంవత్సరానికి దాదాపు 167 బ్యాచ్ ల నిరుద్యోగ యువతీ యువకులకు కోర్సులను నిర్వహించనున్నట్లు, వివరించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విభిన్న రంగాల్లో ఉచిత శిక్షణ అందించనున్నారు., ప్రస్తుత కాలంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా అత్యంత అవసరమని, నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారానే యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుద్యోగ యువతకు శిక్షణ అందించేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని, ముఖ్యంగా స్థానిక యువత తమ ఆసక్తులకు అనుగుణంగా వివిధ కోర్సులను ఎంపిక చేసుకుని ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. శిక్షణ పొందే అభ్యర్థులు కేవలం సర్టిఫికెట్ కోసం కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణను గ్రహించి, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని, ఈ నైపుణ్యాలు భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదనంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. త్వరలో రాష్ట్రంలో సమగ్ర స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగుల నైపుణ్యాలను గుర్తించి, తగిన రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రం నిర్వహించబడనుండగా, స్థానిక యువతకు ఇది ఒక సువర్ణావకాశమని, యూనియన్ బ్యాంక్ అధికారులు సీఎస్ఆర్ నిధులతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, జివి శ్యామ్ ప్రసాద్ లాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, యూనియన్ బ్యాంక్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ






**సంగారెడ్డి, ఏప్రిల్ 25 వు దయం ప్రతి నిది**

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మలేరియా నిర్మూలన లక్ష్యంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ మరియు పారా మెడికల్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్న ర్యాలీ, సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ పాండు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. మలేరియా నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా నినాదాలు చేస్తూ విద్యార్థులు ముందుకు సాగారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా మలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభం నుంచే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఎక్కడా నీరు నిల్వ ఉండనివ్వకపోవడం, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించడం, దోమతెరలు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.చలి జ్వరం, తల నొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రక్త పరీక్షల ద్వారా మలేరియా నిర్ధారణ సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజల్లో ఆరోగ్యంపై విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన, వాడ వాడాన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులకు డాక్టర్ వసంత రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఇలా దువ్వితే.. జుట్టు రాలదట..!

జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకుని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు.

### నెమ్మదిగానే ఎందుకు?

సాధారణంగా మనం రోజూ జుట్టు దువ్వుకునే క్రమంలో సుమారు 50 నుంచి 100 వెంట్రుకల దాకా రాలిపోతాయంటున్నారు నిపుణులు. అయితే కాస్త సమయం వెచ్చించి నెమ్మదిగా దువ్వుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య క్రమంగా తగ్గుతుందని చెబుతున్నారు.

కుదుళ్లలో సహజసిద్ధమైన నూనెల్ని విడుదల చేసే సెబేషియస్ గ్రంథులుంటాయి. దువ్వే క్రమంలో అవి ప్రేరేపితమై అవసరమైన మొత్తంలో నూనెల్ని విడుదల చేస్తాయట. ఫలితంగా కుదుళ్లు, జుట్టు తేమను కోల్పోకుండా ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు.

జుట్టులో దుమ్ము-ధూళి చేరి.. సరిగ్గా దువ్వకపోతే చిక్కులు కట్టినట్లుగా తయారవుతుంది. జుట్టు రాలడానికి ఇదీ ఓ కారణమే! కాబట్టి ఇలాంటప్పుడు చిక్కులు తొలగిస్తూ జుట్టును దువ్వుకోవడం వల్ల జుట్టు రాలకుండా ఉండడంతో పాటు వెంట్రుకలు-కుదుళ్లలో చిక్కుకున్న దుమ్ము-ధూళి కూడా తొలగిపోతాయంటున్నారు నిపుణులు.



### ఎన్నిసార్లు దువ్వుకోవాలి?

జుట్టు దువ్వుకోవడం మంచిదన్నాం కదా అని ఎలా పడితే అలా.. ఎంతసేపు పడితే అంతసేపు దువ్వుకోవడం కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు. దువ్వెన కుదుళ్లకు తాకేలా, వెంట్రుకల్లో చిక్కులు తొలగించుకుంటూ పైనుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకోవాలి. ఈ క్రమంలో చెక్కతో చేసిన ప్యాడిల్ బ్రష్/దువ్వెన ఉపయోగిస్తే వెంట్రుకలు, కుదుళ్లు డ్యామేజ్ కాకుండా ఉంటాయంటున్నారు నిపుణులు.

### తడి జుట్టు ఇలా!

తడిగా ఉన్న జుట్టును ఆరాక దువ్వుకుందాంలే అని వదిలేస్తుంటారు చాలామంది. తద్వారా వెంట్రుకలు చిక్కులు కట్టే అవకాశం ఉంటుంది. అందుకే తడిగా ఉన్న జుట్టును ఇలా దువ్వుకోవాలి. తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవాలి. ఒకవేళ ఈ అలవాటు లేని వారు దీన్ని వదిలేయచ్చు.

ఇప్పుడు బ్రిజిల్స్ మధ్య గ్యాప్ ఎక్కువగా ఉన్న, చివర్ల వద్ద మృదువైన బొడిపెల్లా ఉన్న దువ్వెన తీసుకొని కుదుళ్ల వద్ద నుంచి చివర్ల దాకా దువ్వుతూ రావాలి. ఈ క్రమంలో ఎక్కడైనా చిక్కులు కట్టినట్లు అనిపిస్తే వేళ్లతో వాటిని తొలగించాలి.

చిక్కులన్నీ తొలగిపోయాక.. మరోసారి జుట్టును పైనుంచి కింది వరకు దువ్వుకుంటే సరిపోతుంది. తడి జుట్టు బలహీనంగా ఉంటుంది కాబట్టి చిక్కులు తొలగించుకునేలా దువ్వుకుంటే చాలు.

### పొడి జుట్టు కోసం..!

జడ వేసుకున్నా, ముడేసుకున్నా, వదిలేసినా.. జుట్టు ఎక్కువగా చిక్కులు కట్టేది చివర్ల వద్దే.. కాబట్టి ముందుగా ఆ భాగంలో చిక్కులు తొలగించుకోవాలి. ఇందుకోసం జుట్టు మధ్య భాగం నుంచి కింది వరకు చిక్కులు తొలగించుకుంటూ నెమ్మదిగా దువ్వాలి.

ఇప్పుడు ఇంకాస్త పై నుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకుంటూ రావాలి. ఆ తర్వాత ఇంకాస్త పై నుంచి.. ఆఖరుగా కుదుళ్ల నుంచి కింది దాకా మరోసారి జుట్టు మొత్తాన్ని దువ్వాలి. ఇలా చేయడం వల్ల చిక్కులు తొలగిపోతాయి.. జుట్టు కూడా ఎక్కువగా రాలకుండా ఉంటుందంటున్నారు నిపుణులు.

## ఒత్తిడిని పోగొట్టే నీళ్ల ఆటలు...

ఏడాదంతా చదువులతో కుస్తీ పట్టిన పిల్లలకు ఉపశమనం ఇచ్చేది వేసవే. అందుకే, ఈ సెలవుల్లో పిల్లలను కేవలం ఏసీ గదులకో, టీవీ, మొబైల్ ఫోన్లకో పరిమితం చేయకండి. ఎండను సైతం పట్టించుకోకుండా ఆటలు ఆడేస్తుంటారు. ఈ తీవ్రమైన వేడి వారికి అనారోగ్యాలను కలగచేయకుండా ఉండాలంటే సాయంత్రం పూట చల్లటి నీళ్లల్లో ఆడించేయండి. స్ప్రింక్లర్ పెట్టి నీటి జల్లులో డ్యాన్స్ చేయించండి. వాటర్ బెలూన్స్ విసురుకోవడం, ఇంట్లో చిన్న ప్లాస్టిక్ పూల్స్ ఏర్పాటుచేయడం, వాటర్ గన్స్ వాడటం లేదా తోటలోని పైప్ ద్వారా నీళ్లు చల్లుకోవడం లాంటి ఆటలను మీరే దగ్గరుండి ఆడించండి. లేదంటే కనీసం స్విమ్మింగ్ అయినా నేర్పించండి. ఇవన్నీ వాళ్లలో ఉత్సాహాన్ని నింపుతాయి. మానసికంగా, శారీరకంగానూ ఉపశమనం అందిస్తాయి. రోజంతా ఉండే అలసటను, చికాకును దూరం చేసి, అద్భుతమైన ఒత్తిడి నివారిణిలా పనిచేస్తాయి. ఇలా ఆడటం వల్ల సహజంగా వ్యాయామమూ అందుతుంది. రాత్రిపూట హాయిగానూ నిద్రపడుతుంది. అంతేకాదు, మీరు కూడా కాసేపు మీ పనులను పక్కనపెట్టి వారితో కలిసి నీటి ఆటలు ఆడితే, పిల్లలు ఎంతో సంతోషిస్తారు. ఇది వాళ్ల మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుంది. అలాగే మీ దైనందిన ఒత్తిడి కూడా ఇట్టే మాయమవుతుంది.



## ఈ మొక్క వల్ల ఉపయోగాలెన్నో..!

వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి.. ఇవే గుర్తొస్తాయి. అయితే రోజ్‌మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయి. అందుకే కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారు. ఈ క్రమంలోనే ఇది కిచెన్ గార్డెన్‌లోనూ ఓ భాగమైంది. అయితే ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు.. దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలున్నాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్‌మేరీ మొక్కని నాటమని సలహా ఇస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ మొక్క వాసన మనకు పరిమళభరితంగానే అనిపిస్తుంది. కానీ చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవట! అందుకే కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు. వార్డ్‌రోబ్స్‌లో చేరిన సిల్వర్‌ఫిష్ వంటి చిన్న చిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్‌మేరీ చక్కగా ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్‌రోబ్ మూలల్లో ఉంచడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు. ఈ మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి.



కొద్దిగా వైట్ వినెగర్‌లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్‌మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్‌లో పోసుకోవాలి. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుంది. దీంతో ఆయా ఉపరితలాల్ని శుభ్రం చేసుకోవచ్చు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చు. చాలా ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీన్నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్‌మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలి. దీనివల్ల ఫలితం ఉంటుంది. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా ఈ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పూలతో కలిపి ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని చెబుతున్నారు. నీళ్లు, నిమ్మరసం, రోజ్‌మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని కాసేపు మరిగించుకోవాలి. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళభరితంగా మారుతుంది. ఇలా ఇంటిని సువాసనభరితం చేయడంలోనూ రోజ్‌మేరీ కీలక పాత్ర పోషిస్తుంది. రోజ్‌మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడి చేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్.. మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చంటున్నారు నిపుణులు. ఈ ప్రయత్నం పర్యావరణహితంగానూ ఉంటుంది.

## గోధుమపిండి... నల్లబడుతోందా?

రాత్రి అన్నం మానేయడం, ఒకేసారి ఎక్కువ కలిపేయడం, సమయం కలిసొస్తుంది... కారణమేదైతేనేం, మిగిలిన చపాతీ పిండిని ఫ్రిజ్‌లో పెడుతుంటాం. మామూలుగానే ఇది త్వరగా రంగు మారుతుంది లేదా నల్లబడుతుంది. అదేంటో వేసవిలో ఇంకా త్వరగా పాడవుతుంది. శ్రమ, పిండి రెండూ వృథా. అలా కావొద్దంటే... ఇలా రంగు మారడానికి ప్రాథమిక కారణం పిండి ఆక్సీకరణం చెందడం. పిండిలోని సహజ ఎంజైమ్‌లూ ఇందుకు కారణమే. దీంతో ఫ్రిజ్‌లో పెట్టినా పులిసే ప్రక్రియ కొనసాగుతుంది. ఒక్కోసారి నీళ్లు ఎక్కువైౖ కూడా పాడవుతుంది. అలా కూడా రంగు మారుతుంది. అసలే వేసవి... పిండి ఇంకా వేగంగా పులుస్తుంది. చెత్తబుట్టపాలవుతుంది. అలా జరగొద్దంటే పిండి కలిపాక కాస్త వంటనూనెను పైన పట్టించండి. ఇది సురక్షిత పొరగా ఏర్పడి పిండి రంగు మారకుండా చూస్తుంది. అలాగే దాన్ని ఉంచే పాత్ర కూడా శుభ్రంగా ఉండాలి. గాలి చొరబడకుండా ఉంటే ఇంకా మేలు. పిండిని మొత్తంగా అలా ఉంచేయకూడదట. చిన్న చిన్న ముద్దలుగా విభజించి పెడితే మేలు. అప్పుడు త్వరగా పాడవకుండా ఉంటుంది. ఏదేమైనా మూడు నాలుగు రోజులకు ఒకేసారి కలపకండి. రెండు రోజులకోసారి వరకూ ప్రయత్నించవచ్చు. దాదాపుగా కలిపిన పిండిని రెండు రోజుల్లోగా వాడటం మేలు. అప్పుడు ఏ అనారోగ్యాలూ దరిచేరవు.



## బాత్‌రూమ్‌లో బొద్దింకలా?

బొద్దింకల బెడద చాలా ఇళ్లలో ఉంటుంది. వంటగది మూలల్లో, కిచెన్ క్యాబినెట్స్‌లోనే ఇవి ఎక్కువగా కనిపిస్తాయనుకుంటాం. కానీ బాత్‌రూమ్‌లోనూ ఇవి నక్కి ఉంటాయి. ఇందుకు బాత్‌రూమ్ అపరిశుభ్రంగా ఉండడం కూడా ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే స్నానాల గది శుభ్రత విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బొద్దింకల సమస్యను దూరం చేసుకోవచ్చంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం రండి..

తేమగా ఉన్న చోటికి బొద్దింకలు గుంపులుగా చేరతాయి. బాత్‌రూమ్‌లోనూ ఇలాంటి వాతావరణమే ఉంటుంది కాబట్టి అక్కడ కూడా వీటి బెడద ఎక్కువగానే ఉంటుంది. అందుకే పని పూర్తయ్యాక బాత్‌రూమ్‌ని పొడిగా ఉంచడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వైపర్‌తో ఫ్లోర్‌పై ఉన్న నీళ్లను లాగేయడం, గోడల్ని మాప్‌తో తుడిచేయడం, కుళాయిలు లీకవకుండా జాగ్రత్తపడడం.. ఇవన్నీ బొద్దింకల్ని తరిమికొట్టే మార్గాలే అంటున్నారు. బాత్‌రూమ్‌లో హ్యూమిడిటీ స్థాయిలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి దీన్ని తగ్గించడానికి సరైన వెంటిలేషన్ ఏర్పాటుచేయడంతో పాటు ఎగ్జాస్ట్ ఫ్యాన్ అమర్చడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా బాత్‌రూమ్‌ని పొడిగా ఉంచుతూనే బొద్దింకలు రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు. టైల్స్ మధ్య ఖాళీలు, డ్రైనేజీ పైపుల్లో బొద్దింకలు నక్కి ఉంటాయి. కాబట్టి ఇలాంటి గ్యాప్స్‌ని నాణ్యమైన సీలెంట్‌తో ఎప్పటికప్పుడు మూసేయడం మంచిది. అలాగే డ్రైనేజీ జాలీపై మెష్ కవర్స్‌తో సీల్ చేయడం, రాత్రుళ్లు పడుకునే ముందు సిలికాన్ డ్రెయిన్ కవర్స్‌ని అమర్చడం వల్ల డ్రైనేజీ ద్వారా బొద్దింకలు బాత్‌రూమ్‌లోకి రాకుండా జాగ్రత్తపడచ్చు.



బాత్‌రూమ్ అపరిశుభ్రంగా ఉండడం వల్ల కూడా బొద్దింకలు ఎక్కువగా చేరుతుంటాయి. కాబట్టి ఫ్లోర్, టైల్స్, మూలల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. అలాగే వాడగా మిగిలిపోయిన సబ్బు ముక్కలు, షాంపూ బాటిల్స్, కండిషనర్ బాటిల్స్, డ్రైనేజీ జాలీపై పేరుకున్న చెత్త.. వంటివి తొలగించాలి. ఫలితంగా బాత్‌రూమ్ నీట్‌గా కనిపిస్తుంది.. బొద్దింకల బెడద కూడా ఉండదు. కొంతమంది బాత్‌రూమ్‌లో చెత్తబుట్ట ఏర్పాటుచేసుకుంటారు. ఇందులో వేసిన చెత్తను రోజూ తొలగించడం, డస్ట్‌బిన్‌ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల బొద్దింకలు చేరకుండా జాగ్రత్తపడచ్చు. బాత్‌రూమ్‌లో బొద్దింకల బెడద లేకుండా ఉండాలంటే కొన్ని వంటింటి చిట్కాలు కూడా మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. నీళ్లలో కొన్ని చుక్కల పెప్పర్‌మెంట్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో నింపి.. బాత్‌రూమ్ డ్రైనేజీ, మూలల్లో స్ప్రే చేయాలి. నీళ్లలో వేప నూనె కలిపి.. బాత్‌రూమ్ మూలల్లో పోయాలి. నీళ్లు, వినెగర్ సమపాళ్లలో తీసుకొని.. ఈ మిశ్రమంతో బాత్‌రూమ్ ఫ్లోర్‌ని, గోడల్ని, టైల్స్‌ని శుభ్రం చేయాలి. బిర్యానీ ఆకు పొడిని బాత్‌రూమ్ మూలల్లో, డ్రైనేజీ వద్ద చల్లడం వల్ల బొద్దింకలు రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు.

## సెలవులైనా లేపాల్సిందే!

వేసవి సెలవులొస్తే పిల్లలకీ హాయి, మనకీ ప్రశాంతత. హోమ్‌వర్క్, పరీక్షలు, వేళకు స్కూలుకి పంపాలన్న కంగారు మనకుండదు. చదివే బాధ తప్పింది, ఎంతసేపైనా చక్కా ఆడుకోవచ్చని వాళ్లూ సంతోషిస్తుంటారు. అలాగని ఆలస్యంగా పడుకుని, లేటుగా లేస్తున్నా ఊరుకుంటున్నారా? అదే పొరపాటు. 'ఆ ఏముందిలే సెలవులేగా' అని అసలే అనుకోవద్దు. సెలవులతో సంబంధం లేకుండా నిద్రావేళలు పాటించేలా చూడండి. లేదంటే వాళ్ల జీవగడియారం అస్తవ్యస్తం అవుతుంది. తిరిగి స్కూళ్లు ప్రారంభమయ్యాక ఇబ్బంది పడతారు. అదే ఒక సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసి చూడండి. నాణ్యమైన నిద్ర అందుతుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. పైగా ఉదయాలు చాలా ప్రశాంతంగా ఉంటాయి. చల్లగాలి, పక్షుల కిలకిలరావాలు మనసుని ప్రశాంతంగా ఉంచుతాయి. ఆ సమయంలో వ్యాయామం, చదవడం, ఆరుబయట నడక, ఆడటం వంటివన్నీ వాళ్లకి సాయపడేవే. ముఖ్యంగా ఉదయపు ఎండ నుంచి వాళ్లకి విటమిన్ డి అందుతుంది. ఇది పిల్లల ఎముక ఆరోగ్యానికీ, రోగనిరోధకతను పెంచడానికీ మేలు చేస్తుంది. ముఖ్యంగా సమయానికి తింటారు దీంతో జీర్ణప్రక్రియ బాగుంటుంది. ఒక క్రమమైన జీవనశైలిని పాటించే పిల్లలు శాంతంగా, ఏకాగ్రతతో ఉంటారు. బద్ధకం, ఊరికే చిరాకు పడటం వంటివి ఉండవు. సెలవులు విశ్రాంతికే! అలాగని క్రమశిక్షణను పూర్తిగా పక్కన పడేయాల్సిన పనిలేదు. ఆడుకోనివ్వండి, ఆనందంగా ఉండనీయండి... పర్లేదు. కానీ ఆరోగ్యాన్నీ పట్టించుకోవాలి కదా! కాబట్టి, వేళలు పాటించండి. అప్పుడే తిరిగి స్కూళ్లు ప్రారంభమైనా ఇబ్బందిపడరు. సరేనా?



## విహారాల్లో... స్టైల్‌గా!

వేసవి అంటేనే విహారాల సమయం. దానికోసం ఎక్కడికి ఎలా వెళ్లాలంటూ ముందు నుంచే ప్రణాళికలు వేసుకుంటాం. అన్నీ ఆలోచిస్తాం కానీ... చిన్న చిన్న ఇబ్బందులు ఉంటాయి. అవి త్వరగా తట్టవు. అలాగని వదిలేసేవీ కావు. అలాంటి కొన్ని చిట్టి సమస్యలకు స్టైలిష్ పరిష్కారాలివి... అన్ని ప్రదేశాలనూ చుట్టేయాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ కొందరికి కారు, బస్సు, రైలు... ఎక్కడం ఆలస్యం వాంతులు మొదలు. ఏమీ తినకుండా, తాగకుండా ఎన్ని గంటలని ప్రయాణిస్తారు. ఇది వాళ్లకే కాదు... పక్కనున్న వాళ్లకీ ఇబ్బందే. దీనికోసం ట్యాబ్లెట్లు, ఇంటి చిట్కాలంటూ ఎన్నెన్నో ప్రయత్నిస్తుంటారు. అయినా కొందరికి ప్రయోజనం ఉండదు. ఈసారి ఈ 'యాంటీ నాసియా బ్యాండ్'లను ప్రయత్నించండి. బ్రేస్‌లెట్‌లా చేతికి పెట్టుకోవడమే. ఆక్యుప్రెజర్ పాయింట్‌కి దగ్గరగా బటన్ వచ్చేలా చేసి, దాన్ని నొక్కడమే. అది ఆక్యుప్రెజర్ పాయింట్‌మీద పనిచేసి, వాంతులు రాకుండా ఆపుతుంది. వీటిలోనూ వాచ్, బ్యాండ్...




ఇలా చాలారకాలే వస్తున్నాయి. భిన్నరంగుల్లోనూ టెక్ తరహావీ దొరుకుతున్నాయి. కావాలంటే తెప్పించుకుని చూడండి. వేసవిలో బీచ్‌లను మించిన ఉపశమనం ఏముంటుంది? పిల్లలతో అలా సరదాగా పార్క్‌లు, వాటర్ గేమ్స్‌కి వెళ్లడమూ సరదాగా ఉంటుంది. ఆ సమయంలో పెద్ద అడ్డు ఏదంటే కళ్లజోడు అనే చెప్పాలి కదూ! వీలైతే ఎలాగూ తీసేస్తాం. కానీ కొన్ని సందర్భాల్లోనే కష్టం. అందుకని ఇంట్లో పెట్టి వెళ్లలేం. మరి తీసినప్పుడు ఎక్కడ పెట్టాలి? పొరపాటున కిందపడి పగిలితే అదో ఖర్చు. అందుకే 'ఐ గ్లాస్ హోల్డింగ్ బ్రూచ్'ని కొనుక్కోండి. దీన్ని దుస్తులకు ఒక బటన్‌లా పెట్టుకోవడమే. అవసరం లేదనుకున్నప్పుడు కళ్లజోడు తీసి, దీనికి తగిలిస్తే సరి. చూడటానికి స్టైలిష్‌గానూ ఉంటుంది. కళ్లజోడు తిప్పలూ తప్పుతాయి. ఏ దుస్తుల మీదకైనా సరిపోయే హెయిర్ స్టైల్ అంటే హెయిర్‌లీవ్ లేదంటే పోనీ అనే చెబుతాం కదూ! పైగా



విహారాల్లో ఫొటోలు క్లిక్ మనాల్సిందే. స్టైల్‌గా ఉంటుందని జుట్టు విరబోస్తాం లేదంటే క్లిప్ పెట్టి వదిలేస్తాం సరే! తరవాతే తిప్పలు. అసలే వేసవి... ఉక్కబోతకి జుట్టు మెడకి అతుక్కుపోతుంటే చిరాకేయడం మామూలే. ఇకప్పుడు వెతుకుతాం బ్యాండు కోసం. అదేమో బ్యాగులో ఏ మూలో పడి ఎంతకీ దొరకదే! అందుకే చాలామంది చేతికి పెట్టేస్తుంటారు. కొన్నిసార్లు రక్తప్రసరణకి ఇబ్బందైతే ఇంకొన్నిసార్లు చూడటానికీ ఇబ్బంది. ఈ రబ్బర్‌బ్యాండ్ హోల్డర్ బ్రేస్‌లెట్ ప్రయత్నించండి. చక్కగా గాజు లేదంటే మెటల్ బ్రేస్‌లెట్‌లా ఉంటుంది. దానికే హెయిర్ బ్యాండ్‌నీ పెట్టేసుకోవచ్చు. చూడటానికీ స్టైల్‌గా ఉంటుంది. అవసరానికీ పనికొస్తుంది. ఏ దుస్తులకైనా నప్పేస్తుంది. భిన్నరంగులవి కలిపి వేసుకుంటే వేరే గాజుల అవసరమూ ఉండదు. బాగున్నాయి కదూ! ప్రయత్నించండి మరి.

## ఆ విషయంలో విఫలం అయ్యాం.. క్షమించండి



ఓపెన్ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ క్షమాపణలు చెప్పారు. ఆన్‌లైన్‌లో ఒక టీనేజర్ అభ్యంతరకర ప్రవర్తనను గుర్తించినప్పటికీ.. అధికారులను అలర్ట్ చేయడంలో విఫలమయ్యామని పేర్కొన్నారు. తర్వాత ఆ టీనేజర్ మాస్ షూటింగ్‌కు పాల్పడటంతో 9 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురుగాయపడ్డారు. ఫిబ్రవరిలో కెనడాలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రం టంబ్లర్ రిడ్జ్ ప్రాంతంలోని సెకండరీ పాఠశాలలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. 18 ఏళ్ల వాన్ రూట్సెల్లార్.. తన తల్లి, సవతి సోదరుడుతో పాటు మరో ఆరుగురు విద్యార్థులను చంపేసింది. తర్వాత తుపాకీ గాయాలతో ఆమె కూడా మరణించింది. ఈ ఘటనపై టంబ్లర్ రిడ్జ్ ప్రాంత ప్రజలను ఉద్దేశించి ఆల్ట్‌మన్ లేఖ రాశారు. "ఆన్‌లైన్‌లో ఆమె అభ్యంతరకర ప్రవర్తనను గుర్తించి చాట్‌జీపీటీ ఖాతాను గత జూన్‌లోనే సస్పెండ్ చేశాం. ఆ విషయంపై మేము పోలీసులను అప్రమత్తం చేయలేకపోయినందుకు చింతిస్తున్నాం. నా మాటలు మీకు ఓదార్పునివ్వలేవని తెలుసు. ఈ ప్రాంత ప్రజలకు జరిగిన నష్టానికి క్షమాపణలు.




# పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్సు రద్దు : ఆర్‌బీఐ




డిజిటల్ చెల్లింపుల రంగంలో ప్రముఖంగా ఉన్న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ బ్యాంకింగ్ లైసెన్సును భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రద్దు చేసింది. ఈ నిర్ణయం 2026 ఏప్రిల్ 24 వ్యాపార లావాదేవీల ముగింపు సమయం నుంచి అమల్లోకి వచ్చిందని, బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా ఆ సంస్థపై నిషేధం విధించామని పేర్కొంటూ ఆర్‌బీఐ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ బ్యాంకు ను పూర్తిగా మూసివేసేందుకు వీలుగా త్వరలోనే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. గత రెండేళ్లుగా కఠినమైన వ్యాపార ఆంక్షలు ఎదుర్కొంటున్న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ తీసుకున్న తాజా చర్య, నియంత్రణ పరంగా అత్యంత తీవ్రమైనదిగా పరిశ్రమ వర్గాలు పరిగణిస్తున్నాయి. లైసెన్సు రద్దుకు కారణాలను ఆర్‌బీఐ వెల్లడించింది. డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించే రీతిలో బ్యాంక్ కార్యకలాపాలు సాగాయని స్పష్టం చేసింది. ఈ బ్యాంక్ కార్యకలాపాలు కొనసాగించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదా ప్రజా ప్రయోజనం లేదని ఆర్‌బీఐ తేల్చి చెప్పింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు, పేమెంట్స్ బ్యాంక్ లైసెన్సు షరతులను పాటించడంలోనూ బ్యాంక్ పూర్తిగా విఫలమైందని స్పష్టం చేసింది. 2022 మార్చి 11 నుంచే కొత్త ఖాతాదారులను చేర్చుకోవడాన్ని నిలిపివేయాలని పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను ఆర్‌బీఐ ఆదేశించిన విషయం విదితమే. 2024 జనవరి 31, ఫిబ్రవరి 16 తేదీల్లో మరింత కఠినమైన ఆంక్షల ను ఈ బ్యాంక్‌పై విధించింది. ఖాతాదారుల ఖాతాలు, ప్రీపెయిడ్ సాధనాలు, వాలెట్లలోకి కొత్తగా డిపాజిట్లు, క్రెడిట్లు, టాప్-అప్‌లు స్వీకరించడాన్ని ఆర్‌బీఐ నిషేధించింది. ఫలితంగా బ్యాంకు వృద్ధి పూర్తిగా నిలిచిపోవడమే కాకుండా, కార్యకలాపాల పరిధి గణనీయంగా తగ్గింది. బ్యాంకు మూసివేత నేపథ్యంలో ఖాతాదారుల డిపాజిట్ల చెల్లింపులపై ఆర్‌బీఐ భరోసా నిచ్చింది. ఖాతాదారుల మొత్తం డిపాజిట్లను తిరిగి చెల్లించేందుకు సరిపడా ద్రవ్య లభ్యత ఆ బ్యాంక్ వద్ద ఉందని ఆర్‌బీఐ తెలిపింది. మూసివేతప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనే, ఖాతాదారులకు వారి డబ్బును తిరిగి చెల్లిస్తారు. వాలెట్లు, మర్చంట్ పేమెంట్స్, డిజిటల్ బ్యాంకింగ్ సేవల ద్వారా వినియోగదారులను విశేషంగా ఆకర్షించిన పేటీఎం వ్యవస్థకు ఇది అతి పెద్ద ఎదురుదెబ్బ. పూర్తిస్థాయి రుణ కార్యకలాపాలు లేకుండా, కేవలం డిపాజిట్లు, చెల్లింపుల సేవలు అందిస్తూ దేశంలో ఆర్థిక సేవలను విస్తరించాలనే ప్రధాన లక్ష్యంతో పేమెంట్స్ బ్యాంక్‌లను ప్రారంభించారు. ఈ విభాగంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ అత్యంత పేరు గడిచింది.

# మెటా, మైక్రోసాఫ్ట్‌ల్లో 23,000 ఉద్యోగ కోతలు!




అమెరికా టెక్ దిగ్గజాలైన మెటా ప్లాట్‌ఫామ్స్, మైక్రోసాఫ్ట్ తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకోవడంతో పాటు కృత్రిమ మేధ(ఏఐ)పై భారీ వ్యయాలు తగ్గించుకోవడానికి సిద్ధమవుతున్నాయి. ఇందు కోసం ఈ రెండు కంపెనీలు దాదాపు 23,000 వరకు ఉద్యోగ కోతలు చేపట్టే యోచనలో ఉన్నాయి. మెటా తన సిబ్బందికి గురువారం పంపిన అంతర్గత లేఖలో.. సిబ్బందిలో 10% (దాదాపు 8,000) మందికి లేఆఫ్ ఇచ్చే ప్రణాళికలో ఉన్నట్లు తెలిపింది. మే 20 నుంచి అమల్లోకి తీసుకురానుంది. అదే సమయంలో 6,000 ఖాళీలను భర్తీ చేయరాదనీ నిర్ణయించుకుంది. మైక్రోసాఫ్ట్ తొలిసారిగా 'స్వచ్ఛంద పదవీ విరమణ' అవకాశాన్ని తన అమెరికా ఉద్యోగులకు అందిస్తున్నట్లు ఒక మెమోలో పేర్కొంది. కంపెనీలో 7% మందికి ఇందుకు అర్హత ఉందని తెలిపింది. 2025 జూన్ నాటికి అమెరికాలో సంస్థకు 1,25,000 మంది ఉద్యోగులున్నారు. అంటే 8750 మందికి స్వచ్ఛంద పదవీ విరమణ అర్హత ఉన్నట్లు లెక్క. ఏఐ సేవల కోసమే..: బిగ్ టెక్ కంపెనీలు డేటా సెంటర్లు, ఇతర మౌలిక వసతులకు బిలియన్ల కొద్దీ డాలర్లను కుమ్మరించాల్సి వస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ) సేవలకు లభిస్తున్న గిరాకీని తట్టుకోవడానికి, భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టకతప్పడం లేదు. దీంతో వ్యయాలు తగ్గించుకునే పనిలో పడ్డాయి. జపాన్, ఆస్ట్రేలియాల్లో కొత్త ఏఐ పెట్టుబడులు పెడుతున్నట్లు ఈ నెలలోనే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. మరికొన్ని దేశాల్లోనూ డేటా సెంటర్ల ప్రణాళికలు ఈ సంస్థకు ఉన్నాయి. మెటా సైతం ఈ ఏడాది రికార్డు స్థాయిలో మూలధన వ్యయాలు చేయాలని చూస్తోంది. కొద్ది నెలలుగా ఏఐ భాగస్వాములతో భారీ స్థాయి ఒప్పందాలను ప్రకటించింది. దీంతో వ్యయాలను అదుపులో ఉంచడం కోసం, ఇటీవలి కాలంలో ఈ రెండు దిగ్గజ సంస్థలు పలు దఫాల్లో లేఆఫ్‌లను ప్రకటిస్తూ వస్తున్నాయి.

## ఆంథ్రోపిక్‌లోకి గూగుల్ భారీ పెట్టుబడులు




సంచలనాల ఏఐ స్టార్టప్ సంస్థ ఆంథ్రోపిక్ లో గూగుల్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఈ టెక్ దిగ్గజం 40 బిలియన్ డాలర్లు మేర పెట్టుబడి పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆంథ్రోపిక్ అధికారికంగా ప్రకటించింది. ఒప్పందం ప్రకారం తొలుత 10 బిలియన్ డాలర్లను ఆంథ్రోపిక్‌లోకి గూగుల్ మళ్లించనుంది. మిగతా 30 మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్ పనితీరుపై ఆధారపడి ఉంటుంది. ఆంథ్రోపిక్‌తో తమ సహకారాన్ని మరింత పెంచుకోనున్నట్లు ఇటీవల అమెజాన్ సంస్థ ప్రకటించింది. దానిలోభాగంగా తొలుత 5 బిలియన్ డాలర్లు, పనితీరు లక్ష్యాలు సాధిస్తే మరో 20 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఇటీవల వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే గూగుల్–ఆంథ్రోపిక్ ఒప్పందం గురించి ప్రకటన వచ్చింది. ఇప్పటికే ఈ రెండు కంపెనీల మధ్య ఉన్న పొత్తు.. ఈ డీల్‌తో మరింత విస్తరించనుంది. కస్టమ్ గూగుల్ చిప్స్, క్లౌడ్ కంప్యూటింగ్ సర్వీసెస్‌ను వాడుకొని ఆంథ్రోపిక్ తన సాంకేతిక సామర్థ్యాలను మరింత పెంచుకోనుంది.

## స్నాప్‌చాట్‌కు పోటీగా.. ఇన్‌స్టా కొత్త యాప్




మెటాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్‌కు యువతలో ఉన్న క్రేజ్ గురించి వేరే చెప్పక్కర్లేదు. తాజాగా ఈ ప్లాట్‌ఫాం వినియోగదారుల కోసం కొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. స్నాప్‌చాట్‌కు పోటీగా ఇన్‌స్టాలోనూ 'ఇన్‌స్టాంట్స్' పేరుతో క్విక్ ఫొటో షేరింగ్ యాప్‌ను ప్రారంభించింది. దీని సహాయంతో వినియోగదారులు యాప్‌లోని కెమెరాను ఉపయోగించి ఒకే ట్యాప్‌తో ఫొటోలు తీసుకోవచ్చు. వీటిని షేర్ చేసిన అనంతరం చాట్ లిస్ట్‌లో 24 గంటల పాటు ఉండి ఆ తర్వాత వాటంతట అవే డిలీట్ అవుతాయి. అయితే ఈ యాప్‌లో ఎడిటింగ్ ఫీచర్లను ఇన్‌స్టాగ్రామ్ అందుబాటులోకి తీసుకురాలేదు. తాము తీసిన ఫొటోలకు వినియోగదారులు కేవలం టెక్స్ట్ మాత్రమే జోడించగలరు. 'ఇన్‌స్టాంట్స్' యాప్‌లోని కెమెరాను ఉపయోగించి తీసిన చిత్రాలను మాత్రమే షేర్ చేయగలరు. ఒకేసారి పలువురు మిత్రులతో వీటిని పంచుకోవచ్చు. మొబైల్ గ్యాలరీలోని ఫొటోలను అప్‌లోడ్ చేసే అవకాశం ఉండదు. ప్రస్తుతం ఈ యాప్ స్పెయిన్, ఇటలీలోని ఆండ్రాయిడ్ ఐఓఎస్ (iOS) వినియోగదారులకు అందుబాటులో ఉంది. త్వరలోనే ఇతర దేశాల్లోనూ ఈ సేవలు విస్తరించనున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఈ ఫీచర్‌తో స్నాప్‌చాట్, లాకెట్, బీరియల్ వంటి యాప్‌లు ఉన్నాయి. యువతకు మరింత దగ్గరయ్యేందుకు ఇన్‌స్టా కూడా ఈతరహా యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది.


# భారత స్టాక్ మార్కెట్ల రేటింగ్ తగ్గించిన జేపీ మోర్గాన్



ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జేపీ మోర్గాన్, భారత ఈక్విటీ మార్కెట్లపై తన అంచనాలను తగ్గించింది. గతంలో ఉన్న 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను 'తటస్థం' (న్యూట్రల్)గా మారుస్తున్నట్లు వెల్లడించింది. పోటీ వర్ధమాన మార్కెట్లతో పోలిస్తే షేర్ల అధిక విలువలు, ఇరాన్ యుద్ధం కారణం తలెత్తిన ఇంధన సరఫరా ఇబ్బందుల ఫలితంగా భారత కంపెనీల ఆదాయాలపై ఒత్తిడి పడటం ఇందుకు కారణమని వివరించింది. భారత మార్కెట్ల రేటింగ్‌ను హెచ్ఎస్‌బీసీ తగ్గించిన ఒకరోజులోనే జేపీ మోర్గాన్ ప్రకటన వెలువడటం గమనార్హం. పెరుగుతున్న ముడిచమురు ధరల వల్ల, దేశంలో ద్రవ్యోల్బణం పెరగొచ్చని, వృద్ధిరేటుకు ముప్పు కలిగించొచ్చని, ఇది వినియోగాన్ని తగ్గించడమే కాకుండా కంపెనీల లాభాల మార్జిన్లపై ఒత్తిడి పెంచుతుందని జేపీ మోర్గాన్ తెలిపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీన పడటం దేశీయంగా ఒత్తిడిని మరింత పెంచుతోందని పేర్కొంది. ఈ ఏడాది చివరికి నిఫ్టీ-50 సూచీ లక్ష్యాలను జేపీ మోర్గాన్ గణనీయంగా తగ్గించింది. బేస్ కేస్ (సాధారణ స్థితి)లో నిఫ్టీ లక్ష్యాన్ని 30,000 పాయింట్ల నుంచి 10% తగ్గించి 27,000కు కుదించింది. బుల్ కేస్ (అత్యుత్తమ స్థితి)లో లక్ష్యాన్ని 33,000 నుంచి 9% తగ్గించి 30,000 చేసింది. బేర్ కేస్ (అత్యంత ప్రతికూల స్థితి)లో ఈ లక్ష్యాన్ని 24,000 పాయింట్ల నుంచి 20,500కు తగ్గించింది. 2026లో ఇప్పటివరకు నిఫ్టీ 8.5%, సెన్సెక్స్ 10% పడిపోయిన సంగతి విదితమే. 2025 డిసెంబరులో నమోదైన జీవనకాల గరిష్ఠాల నుంచి ఇవి 9.3%, 11% చొప్పున క్షీణించాయి. ఎంఎస్‌సీఐ వర్ధమాన మార్కెట్లతో చూస్తే భారత ప్రీమియం 109% నుంచి 65 శాతానికి తగ్గిందని, అందుకే రేటింగ్‌లో మార్పులు చేశామని జేపీ మోర్గాన్ వ్యూహకర్త రాజీవ్ బత్రా తెలిపారు. ఇప్పటికీ కొరియా, బ్రెజిల్, చైనా వంటి దేశాలతో పోలిస్తే మన మార్కెట్ల విలువలు అధికంగా ఉన్నాయని, ఆ దేశాల్లో తక్కువ ధరలకు మంచి వృద్ధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐలు) రికార్డు స్థాయిలో 37 బి.డాలర్ల (సుమారు రూ.3.44 లక్షల కోట్ల) పెట్టుబడులను భారత మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకున్నారు. దేశీయ పెట్టుబడులు కొంత ఊరటనిచ్చినప్పటికీ.. భారీగా వస్తున్న ఐపీఓలు, క్యూఐపీలు, ప్రమోటర్ వాటాల విక్రయాలు (దాదాపు 64 బి.డాలర్లు) మార్కెట్ వృద్ధిని అడ్డుకుంటున్నాయి. ఏఐ, డేటా కేంద్రాలు, రోబోటిక్స్, సెమీకండక్టర్లు వంటి అధిక వృద్ధి రంగాల్లో భారత్‌కు తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల, ఈ రంగాల్లో బలంగా ఉన్న వర్ధమాన దేశాలతో పోలిస్తే భారత వృద్ధి పరిమితంగా ఉండొచ్చని జేపీ మోర్గాన్ అభిప్రాయపడింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ రంగాల ఆదాయ వృద్ధి అంచనాలను 2-10% మేర సంస్థ తగ్గించింది. ఫైనాన్షియల్స్, మెటీరియల్స్, కన్జూమర్, హాస్పిటల్స్, రక్షణ, విద్యుత్ రంగాలపై జేపీ మోర్గాన్ సానుకూలంగా ఉంది. ఐటీ, ఔషధ రంగాలపై ప్రతికూల ధోరణి కనబరుస్తోంది.




## ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడతాడు!



ముంబయి ఇండియన్స్ అభిమానులకు గుడ్‌న్యూస్. చివరిసారిగా ఏప్రిల్ 12న ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన రోహిత్ శర్మ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. ఏప్రిల్ 29న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో రోహిత్ ఆడతాడని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. అందుకోసం రోహిత్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచులకు రోహిత్ బెంచ్ పైనే ఉన్నాడు. సీఎస్‌కేతో ఆడతాడని అంతా భావించినా.. మేనేజ్‌మెంట్ మాత్రం రిస్క్ తీసుకోలేదు. మరో నాలుగు రోజుల సమయం ఉండటంతో అప్పటికి ఫుల్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ముంబయి ఇండియన్స్ పేర్కొంది. సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2026 సీజన్‌ను మెరుగ్గానే ప్రారంభించాడు. నాలుగు మ్యాచుల్లో 165 స్ట్రైక్‌రేట్‌తో 137 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. కానీ, గాయం కారణంగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. మరోవైపు ఓపెనింగ్‌కు వచ్చిన డికాక్ దూకుడుగా ఆడుతున్నా.. నాన్‌స్ట్రైకింగ్ నుంచి పెద్దగా సహకారం లభించడం లేదు. రోహిత్ ఉంటే ముంబయి ఇండియన్స్‌కు బెనిఫిట్ అవుతుందనేది అభిమానుల ఆకాంక్ష.

# వరుణ్ భాయ్ వచ్చాకనే.. నా లైఫ్‌లో గొప్ప మార్పు: ప్రఫుల్ హింగే

ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు.. అదీనూ డేంజరస్ బ్యాటర్లను ఔట్ చేయడం సాధారణ విషయం కాదు. అరుదుగా జరిగే ఈ ఫీట్‌ను ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ ప్రఫుల్ హింగే రాజస్థాన్ రాయల్స్‌పై సాధించిన సంగతి తెలిసిందే. ఇవాళ మరోసారి ఇరుజట్ల మధ్య జైపూర్ వేదికగా మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రఫుల్ హింగే సంభాషించిన ఓ వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. వరుణ్ ఆరోన్ వల్లే తాను మళ్లీ కాన్ఫిడెన్స్ పెరిగింది. గాయం నుంచి కోలుకున్నాక.. కఠినంగా శ్రమించడంపై దృష్టిపెట్టా. ఎంఆర్ఎఫ్ అకాడమీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బౌలర్లతో కలిసి ఆడే అవకాశం వచ్చింది. నా ఆట స్థాయి ఏంటి? నేను ఎక్కడ మెరుగుకావాలనే దానిపై ఓ అవగాహన వచ్చింది. ఆస్ట్రేలియాకు వెళ్లడమూ సాయపడింది. అక్కడి భిన్నమైన పిచ్‌లపై ఎలా బౌలింగ్ చేయాలో అనుభవం వచ్చింది. చాలా విలువైన ఎక్స్‌పీరియన్స్ అది'' అని హింగే వెల్లడించాడు. ''ఎర్ర బంతితో




పుంజుకోగలిగినట్లు వెల్లడించాడు. 2022లో గాయం కారణంగా ఏం చేయాలో కూడా అర్థం కాలేదని.. ఎక్కడికీ వెళ్లలేకపోయినట్లు గుర్తు చేసుకున్నాడు. "తీవ్ర గాయం కావడంతో చాలా ఆందోళనకు గురయ్యా. ఏం చేయాలో తోచలేదు. చీకటి ఆవహించినట్లు అనిపించింది. ఎక్కడికీ వెళ్లలేకపోయా. కనీసం స్వేచ్ఛగా నడవలేకపోయా. కొన్నిరోజుల తర్వాత.. ఈ సమయాన్ని సాధ్యమైనంతవరకూ సద్వినియోగం చేసుకోవాలని భావించా. ఎప్పుడైతే టీమ్‌ఇండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను కలిశానో.. నా జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. తమ కెరీర్‌లోనూ ఇలాంటి దశను అనుభవించి వచ్చినట్లు మోటివేట్ చేశారు. కొన్నాళ్లు హాయిగా విశ్రాంతి తీసుకో.. ఆటను చూస్తూ ఆస్వాదించు అని హితబోధ చేశారు. అప్పుడు నాలో ఆడటం చాలా సాయం చేసింది. ఓపికగా, లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి నిలకడగా ఎలా బౌలింగ్ చేయొచ్చనేది ఇక్కడ అలవడుతుంది. కొత్త బంతితో బ్యాటర్లకు పరీక్ష పెట్టడమే నా ప్రణాళిక. సుదీర్ఘ ఫార్మాట్‌లో నేను అనుసరించే ప్రాథమిక సూత్రమదే. దానినే టీ20ల్లోనూ అమలుచేస్తుంటా. ఎస్ఆర్‌హెచ్ తరఫున దూకుడుగా ఆడే బ్యాటర్లు ఉన్నారు. నెట్స్‌లో వారికి బౌలింగ్ చేయడం కూడా కలిసొచ్చింది. హార్డ్ హిట్టర్లు ఎలా షాట్లు కొట్టేందుకు ప్రయత్నిస్తారనే దానిపై అవగాహన వచ్చింది. ఇప్పుడు మా లక్ష్యం ట్రోఫీని నెగ్గడం. అందు కోసం మరీ ఎక్కువగా ఆలోచించడం లేదు. ఒక్కో మ్యాచ్‌లో గెలుపుపై దృష్టిపెడుతున్నాం. నాణ్యమైన ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడమే నా వంతు'' అని హింగే తెలిపాడు.

## సింధు కణతపై 'టెంపుల్'

ఉబర్ కప్‌లో సింధు తన ఆటతీరుతోనే కాకుండా.. కుడి కణతపై ధరించిన ఓ కొత్త పరికరంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. శుక్రవారం డెన్మార్క్‌తో జరిగిన పోరులో తొలి సింగిల్స్ మ్యాచ్‌లో సింధు నీలి-బూడిద రంగులోని స్టిక్కర్‌తో ఉన్న 'టెంపుల్' అనే సరికొత్త వేరబుల్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా ధరించి కోర్టులోకి అడుగుపెట్టింది. గత కొన్ని వారాలుగా



శిక్షణలో ఈ పరికరాన్ని వాడుతున్నప్పటికీ ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో సింధు దీనిని ధరించడం ఇదే మొదటిసారి. మెదడు పనితీరు, రక్త ప్రసరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే ఈ పరికరం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో చర్చనీయాంశమవుతోంది. ఈ పరికరం మెదడులో రక్త ప్రవాహం, ఆక్సిజన్ స్థాయిలను రియల్ టైమ్‌లో కొలుస్తుంది. ఇది నియర్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎన్ఐఆర్ఎస్) టెక్నాలజీని ఉపయోగించి మెదడులో ఆక్సిజన్ స్థాయిని అంచనా వేస్తుంది. ఈ డేటా ద్వారా మానసిక అలసట, ఒత్తిడి, ఏకాగ్రత, మెదడు పనితీరు గురించి పూర్తి సమాచారం తెలుస్తుంది. ఒకరకంగా ఇది 'బ్రెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్' లాంటిదే. చేతికి పెట్టుకునే స్మార్ట్ వాచ్ హార్ట్ రేట్, స్టెప్స్‌ను కొలిచినట్లు.. ఇది మెదడు పనితీరును పర్యవేక్షిస్తుంది. మ్యాచ్ లేదా ట్రైనింగ్ సమయంలో ఏకాగ్రత స్థాయి ఎలా ఉందో.. అలసట ఏమేరకు ఉందో తెలుసుకోవచ్చు. రికవరీ ఎలా జరుగుతుందో తెలుస్తుంది. మొత్తంమీద మెదడు పనితీరును మెరుగుపరచడానికి సహాయపడే డేటా కోసం ఈ 'టెంపుల్'ను ఉపయోగిస్తారు. అయితే ఈ పరికరం ఇంకా ప్రయోగ దశలోనే ఉంది. ఈ పరికరాన్ని జొమాటో వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ బృందం అభివృద్ధి చేస్తోంది.

# సన్‌రైజర్స్‌తో మ్యాచ్.. రియాన్ పరాగ్ ఫామ్‌పై సంగక్కర ఏమన్నాడంటే?




ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఏడు మ్యాచుల్లో ఐదు విజయాలతో 10 పాయింట్లు సాధించి మూడో స్థానంలో ఉంది. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్‌తోపాటు ఆర్ఆర్ బౌలర్లు మ్యాచులను గెలిపించారు. ఆ జట్టు సారథి రియాన్ పరాగ్ నుంచి మాత్రం ఇప్పటివరకూ ఓ మంచి ఇన్నింగ్స్ రాలేదు. దీంతో సారథిగా రాణిస్తున్నప్పటికీ.. బ్యాటర్‌గా తేలిపోవడంతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో రియాన్ ఫామ్‌పై రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ కుమార సంగక్కర కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇవాళ రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ నేపథ్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. "గత మ్యాచుల్లో రియాన్ బాగానే బ్యాటింగ్ చేశాడు. ఒక్కోసారి మంచిగా బ్యాటింగ్ చేసినా.. పరుగులు చేయడం కష్టమవుతుంది. అలాగని అతడి ఉద్దేశం బాగోలేదని కాదు. ఒకవేళ రియాన్ బంతిని సరిగా అంచనా వేయలేక ఇబ్బందిపడుతుంటే ఆందోళన చెందేవాడినేమో. కానీ, అలా జరగడం లేదు. కాసేపు క్రీజ్‌లో ఉండి మరికొన్ని పరుగులు చేస్తే చాలు. ఒక్క మంచి ఇన్నింగ్స్‌తో ఇప్పుడు వస్తోన్న అనుమానాల్నీ పటాపంచలవుతాయి. ఫ్రాంచైజీ అతడికి 100 శాతం మద్దతుగా నిలుస్తుంది. నాయకుడిగా జట్టును ఎలా నడిపిస్తున్నాడనేదే మేం చూస్తున్నాం. గత మ్యాచ్‌లోనూ జట్టును బాగా నడిపించాడు. ఒత్తిడిలోనూ మెరుగైన నిర్ణయాలు తీసుకున్నాడు. ఇంకా నేర్చుకుంటూ మెరుగవుతున్నాడు. రాజస్థాన్ జట్టులో కెరీర్ ఆరంభం నుంచి రియాన్‌లా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న మరో క్రికెటర్‌ను చూడలేదు. సోషల్ మీడియాలో అతడిపై ఎలాంటి కామెంట్లు వచ్చాయో చూశాం. కానీ, వాటన్నింటినీ పక్కన పడేసి మంచి సారథిగా జట్టును ముందుకు తీసుకెళ్తున్నాడు'' అని సంగక్కర తెలిపాడు.

## కేఎల్ రాహుల్ 'సెంచరీ' విధ్వంసం




పంజాబ్ కింగ్స్‌కు దిల్లీ క్యాపిటల్స్ 265 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా దిల్లీ క్యాపిటల్స్ నిలిచింది. పంజాబ్ కింగ్స్‌పై ఓపెనర్ కేఎల్ రాహుల్ (152 నాటౌట్: 67 బంతుల్లో 16 ఫోర్లు, 9 సిక్స్‌లు) విధ్వంసకర సెంచరీతో అదరగొట్టాడు. అతడికి తోడుగా నితీశ్ రాణా (91: 44 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడేశాడు. దీంతో దిల్లీ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు ఏకంగా 220 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. అర్ష్‌దీప్ సింగ్, బార్ట్‌లెట్ చెరో వికెట్ పడగొట్టారు. వీరిద్దరూ భారీగానే పరుగులు సమర్పించారు. ఇక యాన్సన్, విజయ్ కుమార్ వైశాఖ్, చాహల్ తేలిపోయారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దిల్లీకి గొప్ప ఆరంభమే రాలేదు. ఓపెనర్ పాథుమ్ నిశాంక (11: 7 బంతుల్లో 2 ఫోర్లు) ఎక్కువసేపు నిలవలేదు. తొలి వికెట్‌కు కేఎల్ రాహుల్‌తో కలిసి 28 పరుగులు జోడించి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో నిశాంక పెవిలియన్‌కు చేరాడు. అనంతరం జతకట్టిన కేఎల్ – నితీశ్ పంజాబ్ కింగ్స్ బౌలింగ్‌ను ఊచకోత కోశారు. మొదట నుంచి ఫాస్ట్, స్పిన్ అనే తేడా లేకుండా భారీ షాట్లు కొట్టారు. మరీ ముఖ్యంగా కేఎల్ రాహుల్ సిక్సర్ల మోత మోగించాడు. ఈ మ్యాచ్‌లో అతడు 9 సిక్స్‌లు కొట్టడం గమనార్హం. మరోవైపు నితీశ్ కూడా ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో రిషభ్ పంత్ (128) రికార్డును కేఎల్ రాహుల్ తుడిచిపెట్టాడు. దిల్లీ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్‌లో మూడో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన బ్యాటర్ కేఎల్ రాహుల్ (152). క్రిస్ గేల్, బ్రాండన్ మెక్‌కల్లమ్ ముందున్నారు. అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఐదో బ్యాటర్ కేఎల్ రాహుల్. అతడి ఖాతాలో ప్రస్తుతం 5,579 పరుగులు ఉన్నాయి. విరాట్ కోహ్లీ (8,989) టాప్‌లో ఉన్నాడు.

# వుదయం సినిమా MOVIE TIME!

## 'కన్న' మూవీ టీజర్ గ్రాండ్ లాంచ్



(వుదయం సినిమా) మాధురి ప్రజెంట్స్, పాషనేట్ ఫిలిం మేకర్స్, సినిమాటిక్ విజువల్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం కన్న. ఎస్ఎన్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం కన్న టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మఖ్యఅతిథిగా హీరో చైతన్య రావు, హీరో కార్తిక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, మంజు వెంకట్, సినిమా యాక్టర్స్, టెక్నీషన్స తదితరులు పాల్గొన్నారు. చైతన్యరావు చేతులు మీదుగా విడుదలైన కన్న టీజర్ విడుదల అయింది. ఈ చిత్రాన్ని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ తెలిపారు.

## మెక్సికోను షేక్ చేసిన రాజమౌళి వీడియో మెసేజ్..

### 'వారణాసి' వరల్డ్ గ్లింప్స్‌కు అదిరిపోయే రెస్పాన్స్!



(వుదయం సినిమా) మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ CCXP MX 2026లో 'వారణాసి' టీమ్ సందడి చేసింది. ఈ వేదికపై దర్శకుడు రాజమౌళి పంపిన ప్రత్యేక వీడియో మెసేజ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఈవెంట్‌లో సినిమాకు సంబంధించిన మొదటి గ్లింప్స్‌ను ప్రదర్శించగా, హాలీవుడ్ స్థాయి విజువల్స్‌కు అక్కడి ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. రాజమౌళి తన వీడియో సందేశంలో మెక్సికో అభిమానులకు అభివాదం చేస్తూ.. 'వారణాసి కేవలం ఒక సినిమా కాదు, అదొక అడ్వెంచర్. ఇండియన్ మైథాలజీని, గ్లోబల్ స్టాండర్డ్స్ యాక్షన్‌తో కలిపి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం" అని పేర్కొన్నారు.ముఖ్యంగా తన హీరో మహేశ్ బాబు గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచం చూడని సరికొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారని భరోసా ఇచ్చారు. కాగా ఈ ఈవెంట్‌లో ప్రదర్శించిన గ్లింప్స్‌లో కొన్ని క్రేజీ ఎలిమెంట్స్ బయటకు వచ్చాయి. మహేశ్ బాబు గడ్డం, పొడవాటి జుట్టుతో మహేశ్ మునుపెన్నడూ లేని విధంగా చాలా రఫ్ అండ్ టఫ్ గా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో తీసిన కొన్ని విజువల్స్ హాలీవుడ్ చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా ఉన్నాయని టాక్. మొత్తనికి రాజమౌళి మార్క్ గ్రాఫిక్స్, కీరవాణి బీజీఎం ఈ గ్లింప్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. 'RRR'తో ఆస్కార్ గెలిచిన తర్వాత రాజమౌళి చేస్తున్న సినిమా కావడంతో, హాలీవుడ్ మేజర్స్ కూడా ఈ ప్రాజెక్ట్ పై కన్నేశారు. మెక్సికోలో ఈ స్థాయి స్పందన రావడం సినిమా గ్లోబల్ మార్కెట్ కు గొప్ప సంకేతం. 2027 ఏప్రిల్‌లో ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## జూన్ 25న 'పెద్ది' ఆగమనం..



(వుదయం సినిమా) మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'పెద్ది' విడుదలకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో హై-వోల్టేజ్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.షూటింగ్ క్లోజింగ్ స్టేజ్.. త్వరలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్!తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకుంది. కేవలం మరో మూడు రోజుల్లో గుమ్మడికాయ కొట్టేందుకు చిత్రయూనిట్ సిద్ధమవుతోంది. ఈ నెల 6 మరియు 12 తేదీల్లో బ్యాలెన్స్ ఉన్న రెండు పాటల చిత్రీకరణను కూడా మేకర్స్ విజయవంతంగా పూర్తి చేశారు. ఇక మెగా పవర్ స్టార్ ఇప్పటికే తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం కూడా ప్రారంభించడం విశేషం.వేసవి మిస్ అయినా.. జూన్ బరిలో పక్కా!మొదట ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణానంతర పనులు పెండింగ్‌లో ఉండటంతో విడుదల తేదీ మారింది. తాజా అప్‌డేట్ ప్రకారం, జూన్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది.ఆకట్టుకుంటున్న 'అచ్చియమ్మ' అండ్ 'రై రై రా రా'ఈ చిత్రం లో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' అనే పల్లెటూరి యువతి పాత్రలో అలరించనుంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన రెండో సింగిల్ "రై రై రా రా" ప్రస్తుతం సోషల్ మీడియా ను ఊపేస్తోంది.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెళ్లి పత్రిక అందించిన హీరో బెల్లంకొండ సాయి



(వుదయం సినిమా) : హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారిని కలసి తన వివాహానికి ఆహ్వానించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహ పత్రికను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటీవలే బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డి నిశ్చితార్థం జరిగింది.వీరి వివాహ వేడుక ఏప్రిల్ 29న దివ్యమైన తిరుమలలో ఘనంగా జరగనుంది

## 'సతీ లీలావతి' మే 8న గ్రాండ్ రిలీజ్



(వుదయం సినిమా) లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 8న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. రెండు వేర్వేరు కుటుంబాలు, నేపథ్యాల నుంచి వచ్చిన వ్యక్తులు కలిసి ప్రయాణించాలంటే వారి మధ్య ఎమోషన్స్ ఇంకెంత బలంగా ఉండాలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి సునిశితమైన అంశాన్ని సతీ లీలావతి చిత్రంలో ఆవిష్కరించారు దర్శకుడు తాతినేని సత్య. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ చెప్పే ప్రయత్నమే సతీలీలావతి చిత్రం. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా సినిమాను రూపొందించామని మేకర్స్ తెలియజేశారు. ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి రెండు సాంగ్స్, టీజర్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుంది. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్, కెమెరామెన్‌గా బినేంద్ర మీనన్, ఎడిటర్‌గా సతీష్ సూర్య పని చేస్తున్నారు.

## 'గాయపడ్డ సింహం' ట్రైలర్ మైండ్ బ్లోయింగ్



(వుదయం సినిమా) : 'గాయపడ్డ సింహం' ట్రైలర్ మైండ్ బ్లోయింగ్ గా ఉంది. సినిమా సమ్మర్ బిగ్ బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో దుల్కర్ సల్మాన్ దుల్కర్ సల్మాన్ లాంచ్ చేసిన 'గాయపడ్డ సింహం' అన్‌లిమిటెడ్ ఫన్, మ్యాడ్‌నెస్, సర్ప్రైజ్ థియేట్రికల్ ట్రైలర్ తరుణ్ భాస్కర్ న్యూ-ఏజ్ ఎంటర్‌టైనర్ 'గాయపడ సింహం'తో అలరించబోతున్నారు. ఈ చిత్రం కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో మే 1న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. పవన్ సాదినేని సమర్పణలో ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ట్రైజర్, ఉర్రూతలూగించే పాటలతో మంచి బజ్‌ను సృష్టించింది, తాజాగా విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ ఉత్సాహాన్ని మరింత పెంచింది. వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ ఈ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.ఈ కథ ఒక యువకుడి జీవితంలో జరిగే అనుకోని మలుపు చుట్టూ తిరుగుతుంది. అమెరికాలో సెటిల్ అవ్వాలని కలలుకనే తను, డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో కఠినమైన ఇమిగ్రేషన్ పాలసీల కారణంగా డిపోర్ట్ అవుతాడు. అతని కలలు ఒక్కసారిగా ఛిన్నాభిన్నమవుతాయి. ప్రేమ, భవిష్యత్తు.. ఒక్కసారిగా దెబ్బతినడంతో, తనలో పెరిగే నిరాశ, కోపం అతడిని ఒక విచిత్రమైన రివెంజ్ వైపు నడిపిస్తుంది. ఈ భావోద్వేగ ప్రయాణాన్ని దర్శకుడు సెటైర్, డార్క్ హ్యూమర్‌తో మేళవించి ఆసక్తికరంగా తెరకెక్కించారు. దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ గ్లోబల్ సమస్యను యువతకు కనెక్ట్ అయ్యేలా కథగా మలిచారు. సూర్య ప్రకాశ్ జ్యోసుల అందించిన కథలో భావోద్వేగం, వ్యంగ్యం, హాస్యం అన్నీ సమతుల్యంగా కనిపిస్తున్నాయి.

## 'మైసా' బ్రూటల్ యాక్షన్ ప్యాక్డ్ షూటింగ్ షెడ్యూల్



(వుదయం సినిమా) నేషనల్ క్రష్ రష్మిక మందన్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'మైసా'తో తన కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన పాత్ర చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఇంటెన్స్ గ్లింప్స్‌తో మంచి బజ్ సృష్టించింది. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రస్తుతం కేరళలో 15 రోజుల బ్రూటల్ యాక్షన్ ప్యాక్డ్ షూటింగ్ షెడ్యూల్ జరుగుతోంది. కేచా ఖంపక్డీ మాస్టర్ హై వోల్టేజ్ యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. రష్మిక తో పాటు కీలక నటీనటులు పాల్గొంటున్న ఈ యాక్షన్ షెడ్యూల్ సినిమాలో మేజర్ హైలెట్ గా ఉండబోతుంది. 'మైసా'లో రష్మిక ఒక గోండ్ గిరిజన అమ్మాయిగా కనిపిస్తోంది. ఈ పాత్రకు ఎమోషనల్ డెప్త్ తో పాటు శారీరక దృఢత్వం కూడా అవసరం. ఇందుకోసం రష్మిక అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌కు వెళ్లి కఠినమైన స్టంట్, కాంబాట్ ట్రైనింగ్ తీసుకున్నారు. రోజుకు దాదాపు ఎనిమిది గంటల పాటు అడ్వాన్స్‌డ్ స్టంట్స్, హ్యాండ్ టు హ్యాండ్ ఫైట్, హై స్పీడ్ యాక్షన్ టెక్నిక్స్ నేర్చుకున్నారు. రష్మిక మైసాలో ఇప్పటివరకు చూడని ఇంటెన్స్, ఎక్స్‌ప్లోసివ్ అవతార్‌లో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రఫీని శ్రేయాస్ పి కృష్ణ నిర్వహిస్తుండగా, జేక్స్ బీజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండి లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.


## చిత్ర కాన్సెప్ట్ పోస్టర్ విడుదల

(వుదయం సినిమా) భజరంగి క్రియేషన్స్, ఆర్ ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ సంయుక్తంగా పాపిరెడ్డి కాలవపల్లి, రామిరెడ్డి అల్లూరి నిర్మాతలుగా రాయలసీమ కడప బ్యాక్ డ్రాప్ లో జరిగిన సరికొత్త ప్రేమ కథతో నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏపీ04 రామాపురం సినిమాతో



ప్రేక్షకుల మన్నన పొందిన దర్శకుడు యుహేమారెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కేశవ కాలవపల్లి అనే కొత్త హీరోని పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకి వినోద్ వైలా సంగీతం అందిస్తున్నారు. హీరో పుట్టినరోజు సందర్భంగా సినిమా కాన్సెప్ట్ పోస్టర్ను మూవీ టీం విడుదల చేసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని జూన్ మొదటి వారం నుంచి షూటింగ్ మొదలవుతుందని మూవీ టీం పత్రికా ముఖంగా తెలియజేసింది. నటీనటులు : కేశవ కాలవపల్లి తదితరులు. సాంకేతిక నిపుణులు : బ్యానర్స్ : భజరంగి క్రియేషన్స్, ఆర్ ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ నిర్మాతలు : పాపిరెడ్డి కాలవపల్లి,

## 'శ్రీనివాస మంగాపురం' నుంచి బ్రహ్మాజీ ఫస్ట్ లుక్ రిలీజ్



(వుదయం సినిమా) RX 100, మంగళవారం చిత్రాలలో ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబుఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ 'బాలు' పాత్రలో ఆయన ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ లో మైక్ పట్టుకొని హ్యాపీ వైబ్ లో కనిపించారు బ్రహ్మాజీ.



## 'మండాడి' షూటింగ్ పూర్తి..

(వుదయం సినిమా) సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మండాడి'. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అంతా కూడా తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగుతుంది. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఎంతో సుదీర్ఘమైన, సవాలుతో కూడిన షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.